## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


నిరంతర వారా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:193 | శుక్రవారం ఫిబ్రవరి 6, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## శ్రీవారి పవిత్రత దెబ్బతీసేందుకే వైసీపీ కుట్ర: చంద్రబాబు



తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించి డబ్బు దోచుకోవడంతో పాటు శ్రీవారి పవిత్రతను దెబ్బతీయడమే వైసీపీ అసలైన కుట్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు లోకేష్, సత్యకుమార్, పార్థసారధి, ఆనం రామనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో భేటీ అనంతరం ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పాలనలో శ్రీవారి ప్రసాదం విషయంలో ఘోర అపచారం చోటుచేసుకుందన్నారు. 2022లో సీఎఫ్టీఆర్ఐ స్పష్టంగా కల్తీ జరుగుతోందని చెప్పినా పట్టించుకోకుండా యథేచ్ఛగా కొనసాగించి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ధ్వజమెత్తారు. చైర్మన్ పీఏ రూ. 4 కోట్ల లంచం తీసుకున్నారని, పర్చేజ్ కమిటీకి తెలిసే ఈ అక్రమాలు జరిగాయని

- తిరుమల లడ్డూ విషయంలో గత పాలకులు చేసింది మహాపాపం
- 2022లో వచ్చిన కల్తీ నెయ్యి నివేదికను తొక్కిపెట్టారు
- రసాయనాలు, పామాయిల్‌తో నెయ్యి తయారీ నిజం
- సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు, తప్పుడు ప్రచారం వద్దు
- టీటీడీ మాజీ చైర్మన్ పీఏ 4 కోట్ల లంచం తీసుకున్నారు
- భక్తుల మనోభావాలతో ఆడుకున్న దోషులను వదిలిపెట్టం
- పీఠాధిపతులతో చర్చించి తిరుమల పవిత్రతను కాపాడుతాం

ముఖ్యమంత్రి వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చాక నెయ్యి శాంపిల్లను ఎన్డీడీబీకి పంపగా రసాయనాలు, పామాయిల్ ఉన్నట్లు తేలిందన్నారు. సీబీఐ నివేదికలో కల్తీలేదని ఎక్కడా నిర్ధారించలేదని, 2లో..

## కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు - రాజ్యసభలో ప్రధాని మోదీ



కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోందన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. 2లో..

## రాయలసీమ అభివృద్ధిపై జగన్ చర్చకు సిద్ధమా?

- గత ఐదేళ్లు సీమను జగన్ నిర్లక్ష్యం చేశారు
- దమ్ముంటే 11న అసెంబ్లీ చర్చకు రావాలి
- విద్వేషాలు రెచ్చగొట్టేందుకే వైసీపీ దొంగ దీక్షలు
- సీమ లిఫ్ట్ ప్రాజెక్టు జగన్ హయాంలోనే ఆగింది
- 18 నెలల్లో 4.5 లక్షల కోట్ల పెట్టుబడులు




2లో

## పెట్టుబడుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్

- కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే పరిశ్రమల రాక
- మహారాష్ట్ర, ముంబయిలను వెనక్కి నెట్టిన ఏపీ
- మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు
- రాష్ట్రంలో 12 శాతం పెరిగిన తలసరి ఆదాయం
- క్రైమ్ రేటు తగ్గి మహిళలకు లభిస్తున్న రక్షణ

దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ నాయకత్వం, కూటమి ప్రభుత్వ పాలనపై చర్చ జరుగుతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. 2లో..



2లో

## అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ: ముఖ్యమంత్రి చంద్రబాబు

- భవన నిర్మాణ, ఇతర కార్మికులకు ఆర్థిక సాయం పెంపు
- ఆధునిక నైపుణ్య శిక్షణతో కార్మికులకు ఉపాధి అవకాశాలు
- రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మందికి స్కిల్ డెవలప్‌మెంట్
- కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, 2.5 లక్షల వరకు ఉచిత వైద్యం



అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్మిక శాఖ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రసూతికి రూ. 20 వేలు, వివాహానికి రూ. 40 వేలు, 2లో..

## తిరుమల లడ్డూ నెయ్యి, పాల నుంచి వచ్చింది కాదు

- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కల్తీ నెయ్యి కేసులో దోషులను వదిలిపెట్టం
- అయోధ్య విగ్రహ ప్రతిష్ఠకు కల్తీ లడ్డూల పంపిణీ
- హిందూ విశ్వాసాలపై జరిగిన దాడికి క్షమాపణ చెప్పాలి
- భగవంతుడిపై పగ పట్టిన వారు మట్టికొట్టుకుపోతారు
- వైసీపీ హయాంలో నెయ్యి ముసుగులో పామ్ ఆయిల్ వాడకం



తిరుమల లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యి అసలు పాల నుంచి వచ్చింది కాదని సిబిఐ తేల్చినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో సిబిఐ ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని, లడ్డూల తయారీలో వాడింది అసలు నెయ్యే కాదని నివేదికలో పేర్కొన్నట్లు చెప్పారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణ రెడ్డి, పార్థసారథిలతో కలిసి సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడుకొండలవాడికి రెండు కొండలు చాలన్న వారసత్వం నుంచి వచ్చిన వారు తిరుమల పవిత్రతను దిగజార్చేందుకు ఏ స్థాయికైనా దిగజారుతారని విమర్శించారు. 2లో..

## పామాయిల్ సాగు చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో

- మెట్రిక్ టన్నుకు రూ. 20,680 ప్రకటించిన కూటమి ప్రభుత్వం
- తెలంగాణ కంటే ఏపీ రైతులకు అదనపు ఆదాయం
- దశాబ్ద కాలంలోనే అత్యధికంగా కొత్త తోటల విస్తరణ
- మంత్రి అచ్చెన్నాయుడుకు పామాయిల్ రైతుల కృతజ్ఞతలు



పామాయిల్ పంట సాగు చరిత్రలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అధిక ధర లభిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో పామాయిల్ రైతులు, అసోసియేషన్ సభ్యులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 2025-26 ఆయిల్ ఇయర్ కు గాను 20.01 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియోను ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర రైతులకు మెట్రిక్ టన్నుకు రూ. 20,680 ధర లభిస్తోందని, జనవరి నెలకు తెలంగాణ రైతులకు లభించిన రూ. 20,456 తో పోలిస్తే మన రైతులకు రూ. 224 అదనంగా అందుతోందని వివరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పామాయిల్ రైతులకు ఆర్థిక భరోసా కలిగిందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆయిల్ పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఈ పంటను సాగు చేస్తున్నారని, గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా మెట్రిక్ టన్నుకు సగటున రూ. 19,579 ధర లభించిందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 24,535 హెక్టార్లలో తోటల విస్తరణ జరిగిందని, ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ. 181.28 కోట్ల నిధులు విడుదల చేసి, రూ. 137.28 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. జాతీయ నూనె గింజల మిషన్ కింద ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, డ్రిప్ పరికరాలపై సబ్సిడీలు అందిస్తూ రైతులకు అండగా ఉంటున్నామని మంత్రి వివరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల రైతులు సంప్రదాయ పంటల నుంచి పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏఐతో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు గల్లంతు: రమేశ్ దమానీ



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఎంట్రీలెవల్ ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని మార్కెట్ నిపుణుడు, ప్రముఖ మదుపరి రమేశ్ దమానీ అన్నారు. ఐఐటీలు, ఇతర టెక్ ఇన్‌స్టిట్యూట్లలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో వచ్చే 'ఈజీ జాబ్స్' పోతాయని పేర్కన్నారు. గతంలో సులభంగా దొరికిన జాబ్స్ భవిష్యత్తులో లభించకపోవచ్చన్నారు. ఆంథ్రోపిక్ సహా పలు ఏఐ సంస్థల రాకతో ఐటీ రంగంలో అలజడి నెలకొన్న నేపథ్యంలో ఆయన 'ఎన్డీటీవీ ప్రాఫిట్'తో మాట్లాడారు.

AI వల్ల ఏజెంటిక్ AI వంటి అభివృద్ధి రావడంతో ఈ మార్పు త్వరగా జరుగుతుందని రమేశ్ దమానీ అన్నారు. అలాగని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2లో..

## రెండేళ్లయితే కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు: హరీశ్‌రావు



గజ్వేల్: మనల్ని బాగా చూసుకున్న వారికే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు గజ్వేల్‌లో పందులతో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి.. ఇప్పుడు ఎలా ఉందో చూడాలన్నారు.

"రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ఇవ్వలేదు. కానీ, బంగారం ధర భారీగా పెరిగింది. అప్పుడు ఆశపెట్టిన సీఎం ఇప్పుడు దానిపై స్పందించట్లేదు. రేవంత్‌రెడ్డికి తిట్లు తప్ప వేరే ఏమీ రావు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌లో ఎలాంటి అభివృద్ధి చేయలేదు. రైతుబంధు డబ్బులు ఎన్నికల తర్వాత ఇస్తానని సీఎం అంటున్నారు. 11వ తేదీలోపు రైతుబంధు ఇవ్వకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారు. రేవంత్‌రెడ్డి.. నీకు ధైర్యం ఉంటే కేసీఆర్‌తో అభివృద్ధిలో పోటీ పడు. మా కౌన్సిలర్లను గెలిపిస్తే వచ్చే ప్రభుత్వం మాదే అవుతుంది. రెండేళ్లయితే మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు. మిగిలిన పనులు పూర్తి చేసుకుందాం. భాజపా వాళ్లు ఏమీ చేయరు"అని హరీశ్‌రావు అన్నారు.

## భాజపా, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం: సీఎం రేవంత్‌రెడ్డి



కరీంనగర్: తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధిపనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (=వఝుత్ప్రతీవఎఎ) తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. "తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పలేదు. తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోంది. పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారు? దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం.

భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి" అని సీఎం డిమాండ్ చేశారు.సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్ఐఆర్.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సీఈవో సమావేశం

హైదరాబాద్: తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కోసం ఏప్రిల్, మే నెలల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఈవో వెల్లడించారు. సన్నాహక చర్యల్లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సీఈవో సుదర్శన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ కోసం రాజకీయ పార్టీల బీఎల్ఏలు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణలో కచ్చితత్వం, పారదర్శకత, సమస్యల సకాల పరిష్కారం కోసం స్థానికులనే బీఎల్ఏగా నియమించాలని సూచించారు. ప్రస్తుతం 2025 జాబితాలోని ఓటర్లను 2002 ఎస్ఐఆర్‌లో నమోదైన ఓటర్లతో అనుసంధానించేలా టేబుల్ టాప్ మ్యాపింగ్‌తో పాటు.. క్షేత్రస్థాయి మ్యాపింగ్ కొనసాగుతోందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివాసాలను గుర్తించి ధ్రువీకరించేందుకు బీఎల్ఓలు ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నట్లు సీఈవో వివరించారు. ఎస్ఐఆర్ సమయంలో ప్రతీ పోలింగ్ ప్రాంతాన్ని బీఎల్ఓలు మూడు, నాలుగు సార్లు సందర్శిస్తారని తెలిపారు. మొదట వెళ్లినప్పుడు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారు. అందుబాటులో లేని కుటుంబాలను ధ్రువీకరించేందుకు మరోసారి వెళ్తారన్నారు.

## కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు - రాజ్యసభలో ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

**భారత్ పరపతి పెరుగుతోంది..**

"దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు. ఈయూ కూటమితో అనేక ఒప్పందాలు చేసుకున్నాం. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత భారత్‌కు మరింత బలం పెరుగుతుంది. మన యువతకు ఎక్కువ లబ్ధి జరగనుంది.

**ప్రపంచ దేశాలు స్వాగతం పలుకుతున్నాయి..**

తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి.

**ఎన్నో సంస్కరణలు తెచ్చాం..**

బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ప్లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది.

**చొరబాటుదారులను రక్షిస్తున్నారు..**

అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఏఐతో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు గల్లంతు: రమేశ్ దమానీ

మొదటిపేజీ తరువాయి

కొత్త ఉద్యోగావశాలకు ఢోకా ఉండబోదన్నారు. కొత్తగా ఉద్యోగ సృష్టి జరుగుతుందని, భవిష్యత్‌లో మాత్రం ఐటీ రంగానికి వచ్చే ఇబ్బందేమీ ఉండబోదని పేర్కొన్నారు. యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్ అనే జాబ్ ఒకటి ఉంటుందని 80ల్లో ఎవరూ ఊహించి ఉండరని పేర్కొన్నారు. అదే మాదిరిగా ఏఐ కూడా కొత్త అవకాశాలను సృష్టిస్తుందని చెప్పుకొచ్చారు.

ఐటీ షేర్లను భయపెట్టిన ఆంత్రోపిక్.. ఏంటీ ఏఐ టూల్..?

భారత్‌లోని టాప్-7 సాఫ్ట్‌వేర్ కంపెనీల మొత్తం విలువ 350 బిలియన్ డాలర్లు కాగా.. ఏఐ కంపెనీ ఆంత్రోపిక్ ఒక్క దాని విలువే 350 బిలియన్ డాలర్లు అని దమానీ పేర్కొన్నారు. ఆయా ఐటీ కంపెనీల్లో మొత్తం 16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా.. ఆంత్రోపిక్‌లో కేవలం 2 వేల మంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. ఏఐ కారణంగా పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునేందుకు గతేడాది ఉద్యోగులను తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. 2025లో సుమారు 55 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు.

## శ్రీవారి పవిత్రత దెబ్బతీసేందుకే వైసీపీ కుట్ర: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి



కరడుగట్టిన నేరస్తులు అసత్యాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అన్యమతస్తులు డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన ఉన్నా జగన్ పట్టించుకోలేదని, హిందూమతం పట్ల ఆయనకు విశ్వాసం లేదని ఆరోపించారు. పామాయిల్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు ప్రసాదంలో వాడటం మహాపాపమని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడాలంటే భయపడేలా దోషులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

గతంలో వివేకానందరెడ్డిని హత్య చేసి తనపై నిందలు వేసినట్లే, ఇప్పుడు ప్రసాదాన్ని కల్తీ చేసి మళ్ళీ తనపైనే ఆరోపణలు చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గత ఐదేళ్లలో భక్తులు లడ్డూ తినాలంటేనే భయపడే పరిస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడటమే మాధవ సేవగా భావిస్తామని, ఈ అంశంపై పీఠాధిపతులతో చర్చించి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. పరకామణిలో చోరీ జరిగితే సెటిల్మెంట్లు చేసే విడ్డూరం గత ప్రభుత్వంలోనే చూశామని ఎద్దేవా చేశారు. శ్రీవారి కృప వల్లే తాను క్లైమోర్ మైన్స్ దాడి నుంచి ప్రాణాలతో బయటపడ్డానని, స్వామి తనకు పునర్జన్మ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

## రెండున్నర కిలోల బంగారం, 20 కిలోలకుపైగా వెండి.. విశ్రాంత ఎస్ఈ అరెస్ట్



విశాఖపట్నం: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత ఎస్ఈ కళ్లేపల్లి శ్రీనివాసరావును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. విశాఖ, సాలూరు, హైదరాబాద్ సహా ఐదు చోట్ల ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో అక్రమ ఆస్తులకు సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. వివిధ డాక్యుమెంట్లతో పాటు మూడు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు, రెండు ఫ్లాట్లు, 18.57 ఎకరాల వ్యవసాయ భూమిని గుర్తించారు. రూ.61.87 లక్షల నగదు, సుమారు రెండున్నర కిలోల బంగారం, 20 కిలోలకు పైగా వెండి, కారు, ద్విచక్రవాహనంతో పాటు విలువైన గృహోపకరణాలు గుర్తించినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. సోదాల్లో ఐదు బ్యాంక్ లాకర్ తాళాలు లభించాయని.. శుక్రవారం లాకర్లు తెరుస్తామని చెప్పారు. కళ్లేపల్లి శ్రీనివాసరావును ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా 1990లో చేరిన శ్రీనివాసరావు.. ఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో పని చేశారు. పదోన్నతిపై సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ) ర్యాంకు పొంది 2025 డిసెంబర్ 31న పదవీ విరమణ చేశారు.

## రాయలసీమ అభివృద్ధిపై జగన్ చర్చకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి

గత ఐదేళ్లు రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్ నేడు దీక్షల పేరుతో డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మరని ఆర్, బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. సీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని, దమ్ముంటే వైసీపీ నేతలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్ తన హయాంలో సీమ ప్రాజెక్టులకు 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని, చంద్రబాబు తెచ్చిన డ్రిప్ ఇరిగేషన్ ను రద్దు చేసి రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో జగన్ సీఎంగా ఉన్నప్పుడే ఆగిపోయిందని, బీఆర్ఎస్ నేతలు కేసులు వేసినా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తో బిర్యానీలు తిన్నప్పుడు సీమ ప్రాజెక్టులు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. వైఎస్ఆర్ కుటుంబం సీమ పేరుతో వేల కోట్లు సంపాదించి ప్యాలెస్ లు కట్టుకుందని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో ముచ్చుమర్రి ద్వారా నీటి తరలింపునకు అడుగులు పడితే, జగన్ కేవలం మట్టి పనులు చేసి బిల్లులు వాడుకున్నారని ధ్వజమెత్తారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను కూడా జగన్ పట్టించుకోలేదని తెలిపారు.

కూటమి ప్రభుత్వం 18 నెలల్లో సీమకు 4.5 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని, 2.5 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే 8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసి జలకళ తెచ్చామని పేర్కొన్నారు. జగన్ కు దమ్ముంటే ఈ నెల 11న 11 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పెట్టుబడుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్

మొదటిపేజీ తరువాయి

గణాంకాల ప్రకారం 25.3 శాతం పెట్టుబడులతో ఏపీ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, ముంబయి, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలను వెనక్కి నెట్టిందని చెప్పారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పెట్టుబడిదారులు భయపడి పారిపోగా, ఇప్పుడు పోటీపడి రావడం ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు తెచ్చిన ఘనత నారా లోకేష్ కు దక్కుతుందని, గత పాలనలో నిరుద్యోగులు మోసపోయారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంతో పోల్చితే కూటమి పాలనలో తలసరి ఆదాయం 12 శాతం పెరిగిందని వెల్లడించారు. గాజువాక స్టీల్ ప్లాంట్ కు నిధులు విడుదల చేయించి అభివృద్ధికి బాటలు వేశామన్నారు. గత ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు సాగాయని, ఇప్పుడు నేరస్తులు భయపడేలా చట్టపాలన సాగుతోందని క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని తెలిపారు.

అమరావతిని మళ్లీ అభివృద్ధి పథంలో పెట్టిన ఘనత చంద్రబాబుదేనని, ఒకప్పుడు అమరావతి స్థితి ఏంటో ఇప్పుడు గూగుల్ మ్యాప్ లో చూస్తే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. విశాఖలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారని, దీనితో విశాఖ పేరు ప్రపంచ పటంలో నిలుస్తుందని చెప్పారు. పోర్టు సిటీల అభివృద్ధి ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధి, భద్రత, ఉద్యోగాలకు చిరునామా అని విజయ్ స్పష్టం చేశారు.

## తిరుమల లడ్డూ నెయ్యి, పాల నుంచి వచ్చింది కాదు

మొదటిపేజీ తరువాయి

భగవంతుడి మీద పగ పట్టిన వారు మట్టికొట్టుకుపోతారని, చేసిన తప్పుకు ఏడుకొండలవాడికి క్షమాపణ చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.

వైసీపీ హయాంలో వినియోగించిన 59.70 లక్షల కేజీల నెయ్యిలో 58 లక్షల కేజీలు పామ్ ఆయిల్, కెమికల్స్ ఉన్నాయని విచారణలో రికార్డులు దొరికాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఎన్డీడీబీ రిపోర్టులో జంతువుల కొవ్వు కలిసిందని స్పష్టంగా ఉందని, నెయ్యే లేకుండా లడ్డూ ప్రసాదం చేసి ఇప్పుడు బుకాయిస్తున్నారని మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో 219కి పైగా దేవాలయాలపై దాడులు జరిగితే గత ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోకుండా తేలికగా మాట్లాడిందని ధ్వజమెత్తారు. అయోధ్య రామమందిర విగ్రహ ప్రతిష్ఠకు పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని, ఇది హిందూ విశ్వాసాల మీద జరిగిన దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లోనే నెయ్యి కల్తీపై నివేదిక వచ్చినా అప్పట్లో దానిని తొక్కిపెట్టారని ఆరోపించారు. కల్తీ నెయ్యి దోషులను కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని, హిందూ ధార్మిక విలువల పరిరక్షణలో వెనకడుగు వేయబోమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ:

మొదటిపేజీ తరువాయి

సహజ మరణానికి రూ. 60 వేలు, అంత్యక్రియలకు రూ. 20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, ఎన్సీసీ, మిట్టల్ వంటి ప్రముఖ సంస్థల సహకారంతో కార్మికులకు ఆధునిక నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారు దేశ విదేశాల్లో ఉపాధి పొందేలా చూడాలని సూచించారు.

రాష్ట్రంలోని 20 లక్షల మంది కార్మికులకు నైపుణ్యం పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని, జిల్లాల వారీగా కార్మికుల డేటా బేస్ రూపొందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉత్పాదకత పెంచాలని, అవసరమైన ఆధునిక పనిముట్లు అందించాలని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్‌ను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అసంఘటిత రంగ కార్మికులను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. యూనివర్సల్ హెల్త్ పాలసీతో పాటు కార్మిక శాఖ ద్వారా రూ. 2.5 లక్షల వరకు ఉచిత వైద్యం, ఆపై ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చికిత్స అందేలా చూడాలన్నారు. కార్మికుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్యదర్శి శేషగిరి బాబు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్ -1 నియామకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్- 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్లీ మూల్యాంకనం చేయాలని ఆదేశించారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీలు చేశారు. గతంలో విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం నేడు తీర్పు వెలువరించింది.

# భార్యాభర్తల కలహంలో వివాదాలు చేటు -మధ్యవర్తిత్వమే మేలు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**

మహబూబాబాద్ జిల్లా భార్యా భర్తల కలహంలో మరీ ముఖ్యంగా పిల్లలు ఉన్న సందర్భాలలో వివాదాలకన్నా మధ్యవర్తిత్వం ద్వారా రాజీమార్గమే మేలని మహబూబాబాద్ మధ్యవర్తిత్వ కేంద్ర న్యాయవాది వై. చెన్నమల్లారెడ్డి, డి. చిన్న మహేందర్ లు అన్నారు. వివాదాలతో వివాహ బంధం విచ్చిన్నమై విడివిడిగా బ్రతుకుతున్న భార్యాభర్తలు మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా గురువారం తిరిగి కలుసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేటకు చెందిన యాకస్వామి వివాహం మహబూబాబాద్ చెందిన ప్రియాంకతో 2011 వ సంవత్సరంలో జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు ఆ తరువాత ఇరుపక్షాల మధ్య ఏర్పడిన మనస్పర్ధ లు వారు విడివిడిగా ఉండే పరిస్థితిలకు దారితీసాయి. ఈ క్రమంలో భార్య తన భర్త పై



మనోవర్తి కోసం మహబూబాబాద్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసులో కోర్టు నెలకు ఆరు వేల రూపాయల భరణం ఇవ్వవలసిందిగా భర్తను ఆదేశించింది. అయితే కోర్టు మంజూరు చేసిన భరణం ఎక్కువగా ఉందంటూ భర్త జిల్లా కోర్టులో అప్పీలు దాఖలు చేశారు. అప్పీలు విచారణ సందర్భంగా ఇరుపక్షాలతో మాట్లాడిన జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్న విషయాన్ని గుర్తించి వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని భార్యాభర్తలను కలపటం మంచిదనే ఉద్దేశ్యం తో కేసును మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించారు. మధ్య వర్తిత్వ కేంద్రంలోని న్యాయవాదులు వై. చెన్నమల్లారెడ్డి, డి. చిన్న మహేందర్ లు ఇరుపక్షాలు మరియు వారి పెద్ద మనుషులతో పలు దఫాలుగా చర్చించి ఇద్దరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలని భార్యాభర్తలకు సూచించారు. ఇరుపక్షాల న్యాయవాదులు ఎన్. రాజమణి, బి. దేవీ లు కూడా ఇరపక్షాలను రాజి దిశగా ప్రోత్సహించారు. దీంతో భార్య తనకు కోర్టు మంజూరు చేసిన భరణంపై హక్కు వదులుకోవడానికి అంగీకరించగా, భర్త ఆమెతో కలిసి జీవించడానికి ఒప్పుకున్నాడు. దీంతో మధ్య వర్తిత్వం ద్వారా భార్యాభర్తలు కలవటమే కాకుండా ఇద్దరు అమ్మాయిలకు తల్లిదండ్రుల ప్రేమ కూడా దక్కింది.

# అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తాటి.



**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

మునిసిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేసిన తాటి వెంకటేశ్వర్లుఅశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డు అభ్యర్థి విజయశీ కోసం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ తాటి వెంకటేశ్వర్లు,ముమ్మరంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 16వ వార్డు అభ్యర్థి సత్యవరపు ప్రసన్న లక్ష్మి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా తాటి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని.



అభివృద్ధి కేవలం బి ఆర్ఎస్ తో నే సాధ్యమని, మున్సిపాలిటీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# టాప్ ర్యాంకు సాధించు... ఐదు లక్షలు పట్టు...

- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రవేశపెట్టిన
- చదువుకో తెలంగాణ పథకం బ్రోచర్ ఆవిష్కరణ..

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను చేరే విధంగా తీర్చిదిద్దేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, పదవ తరగతి చదివే 2026 మార్చి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం చదువుకో తెలంగాణ అనే పథకాన్ని, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అధినేత ఆర్ త్యాగరాజన్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులు రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన వారికి 5 లక్షల రూపాయలు నగదు బహుమతి, రెండో స్థానం పొందిన వారికి మూడు లక్షల నగదు బహుమతి, ప్రతి జిల్లా టాపర్ కు ఒక



లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రతి మండల టాపర్ కు పదివేల రూపాయల నగదు బహుమతి అందించడం జరుగుతుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పథకాన్ని వెల్లడించారు. అందులో భాగంగా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సేల్స్ మేనేజర్, బుడిగ మహేష్ ,దండి నాగేశ్వరరావు, అధ్యక్షతన, ఏర్పాటుచేసిన పథకం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లెలమడుగు గ్రామ సర్పంచ్ మచ్చ నరసింహారావు, వార్డ్ మెంబర్లు దండి రాములు, రాగం మల్లయ్య, తూము రాఘవులు, గొడుగు వెంకన్న, సర్గం వీరరాఘవులు, పాల్గొని పాఠశాల విద్యార్థుల సమక్షంలో, పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించి బ్రౌచర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ పథకాన్ని ఉద్దేశించి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సేల్స్ మేనేజర్ బుడిగ మహేష్ మాట్లాడుతూ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, ప్రతిభ ఉన్న ప్రభుత్వ బడుల్లోని నిరుపేద విద్యార్థులను గుర్తించి వారు చదువుపై శ్రద్ధ పెట్టే విధంగా, చదువును ప్రోత్సహించి వారి జీవితంలో స్థిరపడే విధంగా ఉన్నత లక్ష్యాలు చేరుకునే విధంగా వారి చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రోత్సహించేందుకు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చదువుకో తెలంగాణ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ బడుల్లోని విద్యార్థుల పాలిట వరంగా మారిందని ఈ పథకాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని టాప్ ర్యాంకులు సాధించి నగదు బహుమతులు గెలుచుకోవాలని తెలిపారు.

ఈ యొక్క కార్యక్రమంలో మల్లెల మడుగు జిల్లా పరిషత్ స్కూల్ హెచ్ఎం గోపి, ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దోమల రాజ్యంగా మారిన సర్ సిల్క్ కాలనీ... స్పందించని మున్సిపల్ అధికారులు!

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5, 2026**

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ వార్డు నెంబర్--3లో నెలల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. కాలువల్లో పేరుకుపోయిన మురుగు నీరు, చెత్త కారణంగా భయంకరమైన దుర్వాసన వ్యాపించి కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దుర్వాసన తట్టుకోలేని స్థాయికి చేరడంతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది.కాలువల్లో నిలిచిపోయిన మురుగు నీటిలో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జ్వరాలు, చర్మవ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని కాలనీవాసులు చెబుతున్నారు.ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా ఎలాంటి స్పందన లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “పరిశీలించి చర్యలు



తీసుకుంటాం” అనే హామీలే తప్ప, వాస్తవంగా కాలువల శుభ్రత పనులు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు.కాలనీలో పారిశుధ్య కార్మికులు సక్రమంగా పనిచేయడం లేదని, చెత్త తొలగింపు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని స్థానికులు అంటున్నారు. నెలల తరబడి శుభ్రం చేయని కాలువలు ఇప్పుడు ఆరోగ్య సమస్యలకు కేంద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**

మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, ప్రైమరీ హెల్త్ సెంటర్ తొర్రూరు, దంతాలపల్లి పి ఎస్ సి పరిధిలోని వంతడుపుల సబ్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ, సిబ్బంది సమయ పాలన పాటించాలని హెచ్చరిస్తూ, సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, మాతృ మరణాలు,శిశు మరణాలు జరగకుండా చూసుకోవాలని,రేబిస్ వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని, పేర్కొంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాలలో అన్నీ ఔషధాలు నిల్వ ఉంచుకోవాలని, పేర్కొన్నారు.ప్రభుత్వ



ఆసుపత్రులలోనే చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని, రక్త హీనత వున్న గర్భిణీ లను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్తపోటు,డయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు.మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, జిల్లా జనరల్



హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాలని పేర్కొన్నారు.జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నందన డాక్టర్ మానస డాక్టర్ మీరాజ్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, డిపిఎంఓ వనాకర్ రెడ్డి, పిహెచ్ఎన్ సుందరి,సూపర్వైజర్స్ రమేష్, జయమని, కమల పాల్గొనడం జరిగింది.

# బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

- ప్రచర రథాన్ని ప్రారంభించిన ఎంపీడీవో కుమార్ ఎస్సై రమేష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 చూడాలా**

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నెల్లి కుదురు మడల ఎంపిడిఓ కూమార్ ఓ ఎస్సై రమేష్ అన్నారు గురువారం రోజున నెల్లి కుదురు మండల కేంద్రంలో షేర్ ఎన్జీవో ఓ జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన బాల్య వివాహాల అవగాహన రథాన్ని ఎంపీడీవో కూమార్ ఎస్సై రమేష్ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అన్నారు బాల్యవివాహాలు పిల్లలు చదువు ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని అన్నారు మహబూబాబాద్ జిల్లా ను తెలంగాణ రాష్ట్రం ను బాల్య వివాహాలు లేని జిల్లా గా రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీవొ పద్మా





మధన్ తుర్తి కార్యదర్శి వెంకటేశ్వర్లు,నెల్లికుదు మడల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న ఉమామహేశ్వరి,
హిమ బిందు,పవన్,బోల్లు మురళీ.కోడి అరుణ్ తధీతరులు పాల్గొన్నారు

# జోరుగా జరుగుతున్న ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు

- శంకర్ పల్లీ మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్
- చేవెళ్ల నియోజకవర్గం

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 05**
**శంకర్ పల్లి మండలం**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి పలు వార్డులలో ఎన్నికల ప్రచారం ముఖ్యసతిది గా హాజరైన చేవెళ్ళ మాజీ ఎంపీ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు శంకర్ పల్లీ మున్సిపల్ పరిధిలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం శంకర్ పల్లి మున్సిపాలిటీలోని పలు వార్డు లలో వారు విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ఓట్లు



అభ్యర్థించారు.వార్డులలోని ప్రతి గల్లీలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి , కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఆయా వార్డు లలో కాంగ్రెస్ అభ్యర్థుల ను ‘చేయి’ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను తాము తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్



రెడ్డి , జాతీయ నాయకులు షేర్ అనంత రెడ్డి, శంకర్ పల్లి మండలం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి , బద్దం కృష్ణ రెడ్డి , సహా ఇతర నేతలు చేవెళ్ళ అసెంబ్లీ మాజీ అధ్యకులు పెంట రెడ్డి గారు, రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ అశ్వాక్ పటేల్ , సయ్యద్ వసీం , మైనార్టీ నాయకులు తదితరులు మున్సిపల్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు శంకర్పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ , మహిళా కాంగ్రెస్ , ముఖ్య కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల నియోజకవర్గ జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 మెట్ పల్లి:**

పట్టణం లోని 20 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం రోజున 20 వ వార్డులో జోరుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ప్రచారం కొనసాగింది. ప్రచారానికి నర్సింగరావు ,ఆకులు లింగరెడ్డి ప్రచారంలో పాల్గొని అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అధిక



మెజారిటీతో గెలిపించి అన్ని విధాల లబ్ది పొందాలని మధ్యతరగతి కుటుంబానికి తోడుగా నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు వారితోపాటు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# =కూజ కింద బెర్త్ లభించకుంటే.. టికెట్ ఛార్జీలో కొంత తిరిగివ్వాలి!

రైలు ప్రయాణంలో ఆర్ఏసీ కేటగిరి కింద బుక్ చేసుకున్న టికెట్లకు పూర్తి ఛార్జీ వసూలు చేయడం సమర్థనీయం కాదని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. ఆర్ఏసీలోనే ఉండి బోర్డింగ్ సమయంలో బెర్త్ లభించని ప్రయాణికులకు ఛార్జీలో కొంత మేర తిరిగి ఇవ్వాలని సూచించింది. ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపింది. “పంక్చువాలిటీ అండ్ ట్రావెల్ టైమ్ ఇన్ ట్రైన్ ఆపరేషన్స్ ఇన్ ఇండియన్ రైల్వేస్” పేరుతో పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో ప్రజాపద్దుల కమిటీ పేర్కొంది.ప్రస్తుతం ఆర్ఏసీ కింద బెర్త్ బుక్ చేసుకునే ప్రయాణికుల నుంచి పూర్తి మొత్తంలో టికెట్ ఛార్జీ వసూలు చేస్తున్నారు. ఇదే కేటగిరి కింద ఉండే మరో ప్రయాణికుడితో బెర్త్ పంచుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇద్దరు ప్యాసింజర్లు పూర్తి మొత్తాన్ని చెల్లిస్తున్నారు. ఇలాంటి ప్రయాణికులకు టికెట్‌లో కొంత మొత్తాన్ని తిరిగి చెల్లించాలని,

## ఎలక్ట్రానిక్, హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్, ఎలక్ట్రీషియన్ మొదలగు శిక్షణ పూర్తవుతున్న సందర్భంగా

- గిరిజన యువతీ యువకులు ప్రపంచంలో ఎక్కడైనా జీవనోపాధి పొందే విధంగా శిక్షణ పొందాలని సూచించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్





జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో స్థిర పడటానికి ఉన్న ఊరిలోనే కాకుండా తప్పనిసరిగా బయట ప్రపంచంలో అడుగులు వేస్తూ అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతీ యువకులకు సూచించారు. గురువారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ పొందుతున్న గిరిజన యువతి యువకులు శిక్షణ పూర్తవుతున్న సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో గిరిజనులకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా అన్ని విభాగాలు తిరిగి వివరాలు సేకరించి ఐటీడీఏ పీవోను తన ఛాంబర్ లో కలిసి విభాగాలకు సంబంధించిన పలు వివరాలు మరియు తీసుకుంటున్న మూడు కోర్సుల శిక్షణకు సంబంధించిన అంశాలు పిఓకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన యువతీ యువకులకు పలు సూచనలు ఇస్తూ, డ్రోన్ ఆపరేటర్, కంప్యూటర్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్, రిసెప్షన్ నిస్ట్ అసోసియేషన్ శిక్షణ తీసుకుంటున్న యువతి,యువకులు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్నప్పుడు ఎక్కువ శాతం ఇంగ్లీషులోనే మాట్లాడాలని, శిక్షణ తీసుకునేటప్పుడే ఒకరికి ఒకరు తప్పులు ఉన్న ఇంగ్లీషులోనే మాట్లాడుకొని తప్పులు సరిదిద్దుకోవాలని, ఇలా మాట్లాడడం వలన వ్యక్తిగతంగా కాన్ఫిడెన్స్ పెరుగుతుందని అన్నారు. ఐటీడీఏలో ఉన్న విభాగాలు గిరిజన సంక్షేమం కోసమే పనిచేస్తున్నాయని, ముఖ్యంగా విద్యా, వైద్యం, గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, గిరిజన రైతులకు వ్యవసాయంలో మెలకువలు మరియు వారికి సబ్సిడీ ద్వారా కరెంటు, బోరు మోటర్లు, నిరుద్యోగ యువతీ యువకులకు పలు శిక్షణలు అందించి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, గిరిజన విద్యార్థుల పై చదువులకు ఆర్థిక సహాయం, మారుమూల ప్రాంతం గిరిజనులకు వైద్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 60 రోజులపాటు శిక్షణ తీసుకున్న యువతీ యువకులు తప్పనిసరిగా ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసి అనుకున్న ఉద్యోగం వచ్చేవరకు కుటుంబాలను పోషించుకోవాలని, అలాగే మీరు నేర్చుకున్నది పదిమంది గిరిజన యువతి యువకులకు తెలిసే విధంగా చేసి వారు కూడా ఇటువంటి శిక్షణలు తీసుకొని ఉద్యోగ అవకాశాలు పొందేలా కృషి చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ స్వాగతం పలికిన మాజీ కౌన్సిలర్ సునీత మహిళలు..





- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలరాజ్ నీ మెజార్టీతో గెలిపించండి.. కుంభం.
- సంజీవ నగర్లో గడపగడపకు ప్రచారం ప్రతి ఇంటికి వెళ్లి వార్డ్ సమస్యలను పరిష్కరిస్తాం..
- ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నాం...
- ఎమ్మెల్యే కుంభం...

జన సముద్రం న్యూస్:

భువనగిరి పట్టణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా డైనమిక్ లీడర్ కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే గారికి స్వాగతం 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిట్టల బాలరాజు ముదిరాజ్ పిట్టల సునీత మాజీ కౌన్సిలర్ స్వాగతం గడపగడపకు ప్రచారం ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను వివరించి ముందుగా ఆర్ బి నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంచినీటి ప్రాబ్లం మినీ ట్యాంక్ బోరు నిర్మాణం మరియు అక్కడ ప్రజల కోరిక మేరకు అలాగే డ్రైనేజ్ సమస్యల్లో కాడ కొత్తగా నిర్మాణం చేపడతాం వాటర్ సమస్య ఉన్న కాడ బోరు పైప్ లైన్ వేసి ద్వారా పరిష్కరిస్తాం అలాగే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు సన్న బియ్యం ప్రతి ఇంటికి ఉచిత కరెంటు 200 యూనిట్లు మహిళా సంఘాలకు రుణమా రుణములు ఉచిత ప్రయాణం బస్సు మరెన్నో సంక్షేమ పథకాలు అధికార పార్టీ రేవంత్ రెడ్డి గారి మంత్రివర్యులునాయకత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో వాడ అభివృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల ఏమి లేని వారికి స్థలం కేటాయించి నిర్మాణం ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేస్తాం అధికార పార్టీకి 18వ వార్డు అభివృద్ధి కొరకు పాటుపడతాం జై కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేత

- ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెలో పాల్గొంటాం
- మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 05 (జనసముద్రం)

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12, 2026న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని గురువారం ఎల్కతుర్తి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు సమ్మె నోటీసు అందజేశారు. 2025 నవంబర్ 21న జారీ చేసిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలు నోటిఫికేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు భాగస్వామ్యం అవుతున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రధాన డిమాండ్లను వివరించారు. నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దు చేయాలని, వంట కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, నెలకు రూ.9,000 పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి విద్యార్థికి తరగతి గదితో సంబంధం లేకుండా మెనూ చార్జీగా రూ.25 చెల్లించాలని కోరారు. వంట కార్మికులకు 12 నెలల వేతనాలు చెల్లించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, గ్రీన్ ఛానల్ లేదా పీఎఫ్ఎంఎస్ ద్వారా బడ్జెట్ కేటాయించి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ధర్ముల రామ్మూర్తి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత, సీపీఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, నర్ర స్వరూప, ఉమా, ఎర్రల వసంత, సిహెచ్ చొక్కామ్మ, కడారి విమల తదితరులు పాల్గొన్నారు.

## పట్టా పాస్‌బుక్ లేని రైతులకు తక్షణమే యూరియా అందజేయాలి

- భూమి పట్టా కాని రైతుల పరిస్థితి ఏంటి
- బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్



ఎల్కతుర్తి ఫిబ్రవరి 05 (జనసముద్రం)

పట్టా పాస్‌బుక్ లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే యూరియా కొరతతో అల్లాడుతున్న రైతులకు యూరియా యాప్ మరో తలనొప్పిగా మారిందని ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. గురువారం రోజున మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..పట్టా పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్న రైతులను దృష్టిలో పెట్టుకోకుండా యూరియా పంపిణీలో నిబంధనలు విధించడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా యాప్‌లో నమోదు సమస్యలు సాంకేతిక లోపాల కారణంగా రైతులు గంటల తరబడి సహకార కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టా ఉన్నా లేకపోయినా పంటలు పండించే ప్రతి రైతుకూ ఎలాంటి అడ్డంకులు నిబంధనలు లేకుండా సకాలంలో యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో రైతుల వివరాలు నమోదు చేసి పాస్‌బుక్ లేని రైతులకూ యూరియా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు పంట వేసే సమయంలో ఎరువులు దొరకకపోతే తీవ్ర నష్టం జరుగుతుందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు

## ఎల్కతుర్తి కార్మెల్ పాఠశాల ఆవరణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడల ప్రారంభం





ఎల్కతుర్తి, ఫిబ్రవరి 05 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాల ఆవరణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎన్. విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడా కారులనుప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సర్పంచ్ మునిగడప లావణ్య మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నుంచి ఒలింపిక్స్ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో సీఎం కప్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళు న్నారనితెలిపారు. బాలికల వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులను సీఐ పులి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య, ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్ రమణారెడ్డి, పీఈటీలు సుధాకర్, రాముడు, వివిధ పాఠశాలల పీఈటీ ఉపా ధ్యాయులు, సీఆర్పీలు పబ్బు రాజు గౌడ్, మర్రి రవికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బార్ అసోసియేషన్‌కు చెందిన యువ న్యాయవాది శ్రీమతి స్వప్న గారిని అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనను మధిర బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోంది.



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్

ఈ హేయమైన, అమానుషమైన, పిరికితనంతో కూడిన నేరం న్యాయ వృత్తిపై, న్యాయపాలనపై జరిగిన ఘోర దాడిగా మేము భావిస్తున్నాము. ముఖ్యంగా మహిళా న్యాయవాదుల భద్రతపై ఈ ఘటన తీవ్రమైన ఆందోళనను కలిగిస్తోంది.

ఈ సంఘటనలో మృతిచెందిన శ్రీమతి స్వప్న గారి కుటుంబ సభ్యులకు మధిర బార్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తూ, ఈ అపరిహార నష్టాన్ని భరించే శక్తిని వారికి భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. ఈ నేపథ్యంలో, న్యాయవాదుల భద్రత, గౌరవం, వృత్తి స్వేచ్ఛను కాపాడేందుకు మరియు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేయాలనే డిమాండ్‌తో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ పిలుపు మేరకు, 05-02-2026 (గురువారం) నాడు మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధుల బహిష్కరణ చేపడుతున్నామని తెలియజేస్తున్నాము.

**మధిర బార్ అసోసియేషన్ ఈ క్రింది డిమాండ్లు చేస్తోంది:**

1. ఈ హత్యలో పాల్గొన్న ప్రతి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి, వేగవంతమైన, నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించాలి;
2. దోషులకు కఠినమైన మరియు ఉదాహరణాత్మక శిక్ష విధించాలి;
3. న్యాయవాదుల భద్రత కోసం అడ్వ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలులోకి తేవాలి. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఇకపై సహించబోమని, న్యాయం సాధించే వరకు మా పోరాటం కొనసాగుతుందని మధిర బార్ అసోసియేషన్ స్పష్టం చేస్తోంది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, దిరిశల జగన్మోహన్రావు, కట్టా పూర్ణచంద్ర రావు,నంబూరు జనార్దనరావు, కాపూరి రమేష్, టి వెంకట్రావు, ఎం సతీష్, జింకల రమేష్,నెల్లూరి రవి,కె విజయకుమార్, పుట్టా శ్రీనివాస్,భైరవబాట్ల శ్రీనివాస్, రమణ,కోట రమేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## బాండ్ పేపర్‌పై ప్రజలకు హామీ -- 26వ వార్డులో కొత్త రాజకీయ






కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 :

మెట్‌పల్లి మున్సిపాలిటీ 26వ వార్డులో ఎన్నికల వాతావరణం రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఏశమేని గణేష్ ప్రజలకు నేరుగా జవాబుదారీతనం చూపిస్తూ, బాండ్ పేపర్‌పై స్పష్టమైన హామీలతో ముందుకొచ్చారు. భారత ప్రభుత్వం జారీ చేసిన నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై రాసి, ప్రజల ముందు ప్రకటించిన ఈ హామీ పత్రం ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం 26వ వార్డు అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుంటానని ఈ హామీ పత్రంలో స్పష్టం చేశారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి అంశాలపై క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే తానే బాధ్యత వహిస్తానని స్పష్టంగా పేర్కొనడం విశేషం. ఇలాంటి బాండ్ పేపర్ హామీలు స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపిస్తాయని, ఇది ప్రజల పట్ల అభ్యర్థి నిబద్ధతకు నిదర్శనమని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. “మాటలకే పరిమితం కాకుండా రాతపూర్వక హామీ ఇవ్వడం ధైర్యమైన నిర్ణయం” అని వార్డు వాసులు పేర్కొంటున్నారు.

## నూతన గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం





జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట: ఫిబ్రవరి 05:

న్యాయవాదుల గుమస్తా అయిన హనుమాన్ల శంకర్ కు కారుకూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన గృహ నిర్మాణానికై ఆర్థిక సహాయం గా 5,000/- రూపాయలు కారుకూరి ట్రస్ట్ చైర్మన్, సీనియర్ న్యాయవాది కారుకూరి సురేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ.... కారుకూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలు నుండి ఎంతోమందికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందనీ, అలాగే ఇక ముందు కూడా సహాయం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాండ్ల సత్యనారాయణ న్యాయవాదులు నాయిని సత్య గౌడ్ చెల్ల గణేష్, ఎంబడి వెంకటేష్ మరియు కట్ల శంకర్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**






జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, మంచిర్యాల నగర పాలక సంస్థ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సిహెచ్. అనితాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.,

# మధిరలో టీడీపీ జిల్లా అధ్యక్షులు

**●డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ**

**●మూడు వార్డుల్లో కాంగ్రెస్ మద్దతుతో టిడిపి పోటీ చేస్తుంది**



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

16వ వార్డులో టిడిపి అభ్యర్థి వంకాయల పాటి నాగేశ్వరావు (బాబు) మాత్రమే టిడిపి పార్టీ పేరు చెప్పి మల్లాది హనుమంతరావు 16 వార్డులో పోటీ చేయడమే కాకుండా నా ఫోటో వాడటం సమర్థనీయం కాదుటీడీపీ పట్టణ అధ్యక్షుడుగా ఉన్న మల్లాది హనుమంతరావు వైఖరి సక్రమంగా లేదుపార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మల్లాది హనుమంతరావు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మల్లాది హనుమంతరావు పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలి.టిడిపికి బలంగా ఉన్న 10, 16, 17 స్థానాల్లో పోటీఅభివృద్ధి కోసం ఏర్పడిన కాంగ్రెస్ టిడిపి కూటమి ఈ ఎన్నికల్లో గెలుస్తుంది మధిరలో అభివృద్ధికి డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క పట్టాభిషేకం చేస్తున్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేదు ప్రజల ఆలోచించి అభివృద్ధి కోసం కాంగ్రెస్, టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

# బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5, 2026:



ఓమన్ దేశంలో మృతి చెందిన జిల్లాకు చెందిన బాధితుడి కుటుంబానికి భీమా చెక్కు అందించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో బాధితుడి కుటుంబ సభ్యులకు భీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ నేతకానివాడకు చెందిన దుర్గం మల్లేష్ ఓమన్ దేశంలో మృతి చెందగా బాధితుడి భార్య దుర్గం గంగరాజు కు 23 లక్షల 19 వేల 647 రూపాయల బీమా చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాజు గ్లాస్ సింబల్ తో జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి కోర్ర చందు నాయక్ 16వ వార్డులో ప్రచారం విజయవంతం

**●7, 8న జరగబోయే ప్రచారంలో మేకల సతీష్ రెడ్డి రైడ్ సినిమా హీరో తనీష్ అల్లాడి**

**●జనసేన పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు దేవరకొండలో 16వ వార్డుకు రానున్నారు**

**●ఒక వెయ్యి మంది జనసేన పార్టీ నాయకులతో ప్రచారం చేస్తే ఏ విధంగా ఉంటుందో చూపించబోతున్నారు 16 వార్డ్ జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కోర్ర చందు నాయక్**





జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 5.దేవరకొండ. నల్గొండ జిల్లా

దేవరకొండ పట్టణంలో 16 వార్డు జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి కోర్ర చందు నాయక్ 16వ వార్డులో ఉన్న 1148 ఓటర్లకు వారిని ఒక్కొక్కరిని గుర్తించి జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తుతో మీ ముందు రావడం జరిగిందిఅని వారికి తెలియజేయడంతో 16 వార్డులో ఉన్న ఓటర్లు జనసేన పార్టీకి ఇచ్చిన గౌరవం మర్యాద అందులో భాగంగా ఏ సమయంలో అయినా ఫోన్ చేసిన అందరూ నావాలే అని పరామర్శించి వారి తరఫునుంచి న్యాయం కోసం పోరాటం చేసే వ్యక్తి చందు నాయక్ అలాంటి వ్యక్తి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారంటే మంచి విషయమని ప్రజలు అన్నారు అనంతరం 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ 16 వార్డ్ ఓటర్స్ దేవుళ్ళకి ముందుగా పాదాభివందనాలు చేస్తూ నాకు ఇంత మంచి స్వాగతం పలికినందుకు రుణపడి ఉంటారని మీకోసం ఈ వార్డులో ఉన్న సమస్యల కోసం సామాన్యుడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపెడ కోసం అవినీతి లేని రాజకీయం రాజిలేని నాయకత్వం చూపిస్తానని అన్నారు ముందుకు వచ్చినందుకు గెలిపించుకోవాల్సిన బాధ్యత మీకు ఉందని తెలియచేస్తూ మున్సిపల్ ఎన్నికలను అంతత్య ప్రతిష్టాత్మక తీసుకున్న జనసేన పార్టీ 16 వార్డులో గెలుపే లక్ష్యంగా బలమైన ప్రజలో గుర్తింపు ఉన్న అభ్యర్థిని ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు బీఫామ్ ఇచ్చి పోటీలో ఉంచారు అని అన్నారు 7. 8.9 తేదీన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో పక్క నియోజవర్గాల ప్రచారం చేయడానికి రాబోతున్నందుకు కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టుకొచ్చింది అని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శంకర్ శివ మహేష్ చరణ్ కోర్ర సింధు సునీత జ్యోతి మమత తదితరులు 16 వార్డు ఓటర్స్ భారీగా పాల్గొన్నారు

# 48 గంటల నిబంధన తూ.చా. తప్పకుండా పాటించాలి,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, మీడియా, ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, మీడియా యాజమాన్యాలు 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని, స్వేచ్ఛాయుత, పారదర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

# భూ భారతి లో సమస్యల నివారణ కు కృషి చేయాలి

**●అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి**



జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 5: (కోహెడ ప్రసాదరావు)

రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు, అన్ని మండలాల తాసిల్దార్లతో అధికారులతో సమావేశం నిర్వహించి గ్రామాలు, మండలాలు, డివిజన్ల వారీగా వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా భూభారతి దరఖాస్తులు తాసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు గల పెండింగ్ దరఖాస్తులను పరిష్కారించడం అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ చాలా ముఖ్యమైనదని అన్నారు. భూ సంబంధిత సమస్యలు ప్రధానంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలలో ఒకటిగా ఉంటుందని అన్నారు. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారితనం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంను పారదర్శకంగా అమలు చేసి భూ సమస్యలు లేకుండా ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అని అన్నారు. చట్టం ప్రకారం భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా దరఖాస్తుల త్వరగా అన్ని స్థాయిలలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొని రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలలో గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవిన్యూ అధికారుల ముఖ్యమైన బాధ్యత అని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఓ ఆర్, 1బి తదితర అన్ని రకాల రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. త్వరలోనే రెవెన్యూ రికార్డులపై డిప్యూటీ తాసిల్దార్లకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, ఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6, 7 తేదీలలో సి.ఎం. కప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు,

**●మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతిని ధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5, 2026:

సి.ఎం. కప్ – 2025 పోటీలలో భాగంగా ఈ నెల 6, 7 తేదీలలో జిల్లాలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో మినీ క్రీడా మైదానం, బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రధానమంత్రి శ్రీ టి.జి.ఆర్.జె.సి.– తాళ్లగురజాల లో ఈ నెల 6వ తేదీన, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఈ నెల 7వ తేదీన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా, చెస్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, కరాటే ఆటలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు తమ నమోదు స్లిప్, నిజ ఆధార్ కార్డుతో సకాలంలో హాజరుకావాలని, ఆలస్యంగా వచ్చిన క్రీడాకారులకు అనుమతి ఉండదని తెలిపారు.

# ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలి

**●మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5, 2026: మంచిర్యాల జిల్లాలో చదువుతున్న షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు.. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కలముల విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల నమోదు వేగవంతం చేసి 100 శాతం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసే విధంగా వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువపత్రాలను మీ సేవా కేంద్రాలలో నమోదు వేగవంతం చేసి 2 రోజులలో తహసిల్దార్ కార్యాలయాలలో జారీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల పేరిట బ్యాంకు ఖాతాలను తెరిపించాలని, విద్యార్థుల ఆధార్ కార్డులను బయోమెట్రిక్ అప్ డేట్ చేపించి బ్యాంకు ఖాతాలకు మొబైల్ నెంబర్ తో అనుసంధానం చేపించాలని తెలిపారు. వివరాల నమోదు ప్రక్రియ 3 రోజులలో 100 శాతం పూర్తి చేసే విధంగా సంక్షేమ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, వార్షిక పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సకాలంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు ప్రశాంత్, ధర్మానంద్ గౌడ్, షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ.2 లక్షల ప్రమాద బీమా అందజేత

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 05 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం--1లో క్రమం తప్పకుండా పొదుపులు కొనసాగిస్తున్న సభ్యుడు, ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎల్కతుర్తి గ్రామానికి చెందిన అంబాల వెంకటస్వామి కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఈ సందర్భంగా ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును సంఘం అధ్యక్షులు ఆడెపు వీరస్వామి, సమితి అధ్యక్షులు బరిదుల రాజిరెడ్డి, సంఘం పాలకవర్గ సభ్యులు గనుకులు, సమితి గనుకులు పున్నం చెందర్ చేతుల మీదగా వెంకటస్వామి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం సభ్యులు, గనుకులు, సమితి సభ్యులు, వెంకటస్వామి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీ కష్టాన్ని నా భుజాన వేసుకుంటా ప్రతి ఇంటికి అండగా ఉంటా :ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**●దేవరకొండ.17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై ఎస్ కరుణాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు**

జన సముద్రం న్యూస్. ఫిబ్రవరి. 5
దేవరకొండ. నల్గొండ. జిల్లా

రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు దేవరకొండ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో స్థానిక.కార్యకర్తలు,నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకుల కరుణాకర్ (వై ఎస్) కిభారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల



సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి.వై ఎస్. కరుణాకర్ కి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోందని, ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చింతపల్లిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోరక్ష సేవా సమావేశం

చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్

చింతపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా దేవస్థానంలో ఈరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోరక్ష సేవా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్షేత్ర సంఘటన మంత్రి ఉత్తమ్ రావు కుడిదే పాల్గొన్నారు.సాయిబాబా దేవస్థానం చైర్మన్ మంచుకంటి ధనంజయ ఆధ్వర్యంలో గోవులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం గోశాలను సందర్శించారు. తదనంతరం సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులను మంచుకంటి ధనంజయ శాలువాలతో ఘనంగా సత్కరించారు.
అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ రావు కుదిడే గోరక్ష ప్రాధాన్యతపై ప్రసంగించారు. గోసంరక్షణ ద్వారా సమాజంలో ధార్మిక, సాంస్కృతిక విలువలు పరిరక్షించబడతాయని ఆయన



పేర్కొన్నారు. ఆవుపాలు పోషకాహారంగా ఉపయోగపడతాయని, మానవ జీవితం, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ వ్యవస్థ, ఆరోగ్యం మరియు గ్రామాభివృద్ధికి గోసంరక్షణ ఎంతో అవసరమని వివరించారు. ఆవులు పాలు, నెయ్యి తదితర విలువైన ఉత్పత్తులను అందిస్తూ సమాజానికి మేలుచేస్తున్నాయని తెలిపారు.గోరక్ష సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నల్గొండ జిల్లా కార్యదర్శి



సంపత్ వర్మ, నల్గొండ జిల్లా గోరక్ష సేవక్ వెంకటరమణ, మధురనేని సుభాష్ చందర్ చింతపల్లి మండలం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నాగేష్, సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ, శివర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి గొడుగు శీను, బొడ్డు మహేష్, సిద్ధగోని సత్యనారాయణ, సోమరాజు ప్రదీప్, పొగాకు సోమప్ప, గుమ్మడవెల్లి సత్యనారాయణ, నాదరి సత్యనారాయణ బాణావత్ మల్లేష్ తో పాటు విభాగ ప్రతినిధులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్ ఐఏఎస్ ని కలిసిన కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్
ఫిబ్రవరి 05

మల్కాజిగిరి వాయుపురి కాలనీలో రోడ్లు చాలా కాలంగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటంతో, అక్కడ కొత్తగా బీటీ రోడ్లు వేయాలని కమిషనర్ కర్ణన్ గారికి విజ్ఞప్తి చేయగా, అదే అంశంపై కాలనీ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ వారికి కూడా ప్రతినిధి బృందం ద్వారా వినతిపత్రం అందజేయడం జరిగింది.
అలాగే, డివిజన్‌కు సంబంధించి ఇప్పటికే సమర్పించిన కొత్త ప్రతిపాదనలలో ముఖ్యమైన 4--5 కాలనీల రోడ్లకు బడ్జెట్ మంజూరు చేయాల్సిందిగా



కోరడం జరిగింది.ఇంకా, యాప్రాల్ పరిధిలో ప్రకృతి విహార్ నుండి స్వర్ణాంధ్ర వరకు మరియు స్వర్ణాంధ్ర నుండి గోల్ఫ్ లింక్స్ వరకు ఉన్న రెండు ఎస్ ఎన్ డి పి పనులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉండగా, ఇటీవల జోనల్ కమిషనర్ వారు ఈ పనులను స్వయంగా పరిశీలించడం కూడా జరిగింది. ఈ రెండు పనులకు కూడా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.అంతకుముందు ఈటల రాజేందర్ లేఖ ద్వారా ప్రతిపాదించిన పనులకు మంజూరు లభించడంతో, జోనల్ కమిషనర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఇంటింటి ప్రచారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్
ఫిబ్రవరి 05

నేడు మెదక్ మున్సిపాలిటీలో 6,7,8వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి



సంక్షేమాన్ని అందిస్తున్నారని ప్రచారంలో వివరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్లే మెదక్ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 200 కోట్ల రూపాయలు మెదక్ అభివృద్ధికి కేటాయించమని తెలిపారు. మెదక్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రపాల్, మ్యడం బాలకృష్ణ,పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపాలిటీ కౌన్సిలర్స్ అభ్యర్థులు, హరిత నర్సింగరావు, ఆరిఫ్ అంజద్, జయశ్రీ,నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5, 2026: మంచిర్యాల

జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ



మండల అధికారి కార్యాలయంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు తో కలిసి భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో గల దేవులవాడ, అర్జునగుట్ట, రావులపల్లి, రాపనపల్లి గ్రామాల భూములు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించడంలో భాగంగా భూసేకరణ సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

**టెల రాజేందర్ నీ కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్
ఫిబ్రవరి 05

ఈరోజు వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్, క్యానం రాజ్యలక్ష్మి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని వారి ఇంటివద్ద కలిసి, డివిజన్ లోని



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం భూమి కేటాయింపు విషయమై వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం కేటాయించిన భూమిలో 30 అడుగుల లోతు వరకు గట్టి మట్టి లేకపోవడంతో నిర్మాణం చేపట్టడానికి వీలుకావడం లేదని అలాగే, మల్కాజిగిరి లోని పాత కోర్టు ప్రాంగణాన్ని పిల్లల ఆటస్థలంగా అభివృద్ధి చేయడానికి, ఆయన స్వయంగా జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరుతూ నేను కూడా ఒక వినతిపత్రాన్ని సమర్పించానని క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు

# జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామంలో 10 లక్షలతో, కల్లెడ గ్రామంలో 20 లక్షలతో రెండు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.



జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఫిబ్రవరి 5)

ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మల్లయ్య ,గంగోత్రి పరశురామ్ గౌడ్,ఉప సర్పంచ్ లు మల్లవ్వ జనార్ధన్, జి మల్లయ్య,
ఎమ్మార్వో వరందన్ ఎంపీడీవో రమాదేవి ఐజు మిలింద్ ఎజూశీ రవి బాబు సీనియర్ నాయకులు



మహేశ్వర్ రావు గడ్డం నారాయణ రెడ్డి బాల ముకుందం మాజీ పాక్స్ చైర్మన్ సందీప్ రావు,మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు,హరి కిషన్ రావు రాజన్న మొగిలి అంజన్న మహేష్ సత్తవ్వ వార్డు సభ్యులు ప్రజలు మహిళ సంఘ నాయకులు యూత్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి కి కొత్తగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావును సత్కరించిన కార్పొరేటర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్
ఫిబ్రవరి 05

వినాయక్ నగర్ ఈ మధ్యకాలములో కొత్త సర్కిల్ మౌలాలి కి నియమితులైన డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు వారిని మరియాదపూర్వముగా కలిసి శాలువాతో సత్కరించుకున్న వినాయకనగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి. అలాగే ఆయనతో కాకతీయ నగర్ పార్కు సమస్యలు, టౌన్ ప్లానింగ్ మరియు పారిశుధ్య సమస్యల గురించి చర్చించి, తగినంత మంది సిబ్బంది లేక వారు పని నిర్వహణలో లోపం కనిపిస్తుందని, ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఓం ప్రకాష్,



సాయిశురేష్, కాకతీయనగర్ కాలనీ అధ్యక్షులు బాల స్వామి, మెంబెర్ కృష్ణ పాల్గొన్నారని క్యానం రాజ్యలక్ష్మి వినాయకనగర్ కార్పొరేటర్ తెలిపారు

# పోక్సో కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, పదిహేడు వేల రూపాయల జరిమానా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5

మహబూబాబాద్ జిల్లాగార్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన ఒక పోక్సో కేసులో నిందితుడికి మహబూబాబాద్ జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.17,000 జరిమానా విధించింది. 2022 సంవత్సరంలో బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గార్ల పోలీస్ స్టేషన్‌లో ఐపీసీ సెక్షన్లు 363, 354(ఏ), 506 మరియు పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో నిందితుడైన ముల్లంపల్లి సుమంత్ (22) ను కోర్టు దోషిగా నిర్ధారించి న్యాయమూర్తి ఎండీ. అబ్దుల్ రఫీ నిందితుడికి నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.కేసు విచారణలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య వాదనలు వినిపించగ కోర్టు లైజనింగ్ అధికారిగా జీనత్ (ఎస్.ఐ డీ.సీ.ఆర్.బి), దర్యాప్తు అధికారిగా బి. వెంకన్న (ఎస్.ఐ గార్ల) పనిచేశారు. ట్రయల్స్‌లో సాయికుమార్ (ఎస్.ఐ గార్ల), రవీందర్ (సీఐ --గార్ల,బయ్యారం) సహకరించారు. కేసు డాక్యుమెంటేషన్ బాధ్యతలను జే.రాజు (సీడీఓ) నిర్వహించారు.
నిందితుడికి శిక్ష పడేలా సమర్థంగా పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. శబరీష్ అభినందించారు.

# మధిరలో టీడీపీ జిల్లా అధ్యక్షులు

**●డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ**

**●మూడు వార్డుల్లో కాంగ్రెస్ మద్దతుతో టిడిపి పోటీ చేస్తుంది**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

16వ వార్డులో టిడిపి అభ్యర్థి వంకాయల పాటి నాగేశ్వరావు (బాబు) మాత్రమే టిడిపి పార్టీ పేరు చెప్పి మల్లాది హనుమంతరావు 16 వార్డులో పోటీ చేయడమే కాకుండా నా ఫోటో వాడటం సమర్థనీయం కాదుటీడీపీ పట్టణ అధ్యక్షుడుగా ఉన్న మల్లాది హనుమంతరావు వైఖరి సక్రమంగా లేదుపార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మల్లాది హనుమంతరావు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మల్లాది హనుమంతరావు పార్టీ నిర్ణయానికి



కట్టుబడి పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలి.టిడిపికి బలంగా ఉన్న 10, 16, 17 స్థానాల్లో పోటీఅభివృద్ధి కోసం ఏర్పడిన కాంగ్రెస్ టిడిపి కూటమి ఈ ఎన్నికల్లో గెలుస్తుంది మధిరలో అభివృద్ధికి డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క పట్టాభిషేకం చేస్తున్నారు. పదేళ్లు టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేదు ప్రజల ఆలోచించి అభివృద్ధి కోసం కాంగ్రెస్, టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు నేత ఉదమ్ సింగ్ మృతి



చర్ల: బీజాపూర్ జిల్లా తర్రెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ ప్లటూన్-30 కమాండర్ ఉదమ్ సింగ్ మృతి చెందినట్లు ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు.బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం నుంచి భద్రత బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. డీఆర్జీ (డిస్టిక్ రిజర్వ్ గార్డు) సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. పెద్దగెల్లూరు అడవిలో మావోయిస్టులు ఉన్నారని విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో బలగాలు ఆ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాలకు మధ్య కాల్పులు జరిగాయి. అయితే ఘటనాస్థలి నుంచి ఆటోమేటిక్ ఏకే-47 రైఫిల్‌తో పాటు పలు ఆయుధసామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,ఫిబ్రవరి,06,2026

## "మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వడ్డి రఘురామ్ నాయుడు"



**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి (MLC) చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడు చిట్టి రాజు వివాహానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు హెలిప్యాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు.

## చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశం.



**మైలవరం ఫిబ్రవరి 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి బయలుదేరిన రెడ్డిగూడెం మండల సాగునీటి సంఘాల అధ్యక్షులు రెడ్డిగూడెం మండలంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు.నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి బయలుదేరారు.
ఈ సమావేశంలో రైతుల సాగునీటి సమస్యలు, కాలువల నిర్వహణ, చెరువుల పునరుద్ధరణ, నీటి పంపిణీలో పారదర్శకత, అలాగే భవిష్యత్తు సాగునీటి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమగ్ర దిశానిర్దేశం చేయనున్న నేపథ్యంలో, ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది.
రెడ్డిగూడెం మండలానికి చెందిన నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ,
"రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో సాగునీటి వ్యవస్థకు నూతన బలాన్ని తీసుకొచ్చే నిర్ణయాలు ఈ సమావేశంలో వెలువడతాయనే పూర్తి విశ్వాసం ఉంది" అని పేర్కొన్నారు.
గతంలో చంద్రబాబు నాయుడు , పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల అభివృద్ధి, కాలువల పునర్నిర్మాణం ద్వారా రైతులకు లబ్ధి చేకూరిందని గుర్తుచేస్తూ, మళ్లీ అదే దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే కీలక సూచనలు ఈ సమావేశంలో అందనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సమావేశానికి రెడ్డిగూడెం మండల సాగునీటి సంఘాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరవుతుండటం, రైతు సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందని స్థానిక రైతులు అభిప్రాయపడ్డారు.

## ఖో -ఖో టోర్నమెంట్ లో యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థుల ప్రతిభ





**మైలవరం ఫిబ్రవరి 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం లోని ఎల్బీఆర్సి కళాశాల విద్యార్థులుది : 31-1-26 మరియు 01-02-2026 న గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో కాకినాడ జె.యన్ .టి.యు పరిధిలో అంతర కళాశాల సెంట్రల్ జోన్ ఖో -ఖో టోర్నమెంట్ (మెన్ & విమెన్)విభాగాల్లో పోటీలను నిర్వహించారు.
ఈ టోర్నమెంట్ లోభాగంగా యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారు. అదే విధంగా ఎస్.హనుమా నాయక్, సివిల్ ఇంజనీరింగ్ , ఫైనల్ ఇయర్ మరియు పి.భారవ తేజ, మెకానికల్ ఇంజనీరింగ్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు జె.యన్ .టి.యు .కె యూనివర్సిటీ టీమ్ కి ఎంపిక అయ్యారు. వీరు కర్ణాటక లోని దావణగెరె యూనివర్సిటీ లో జరిగే టోర్నమెంట్ లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తెలిపారు .
ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థుల్నీ, వాళ్ళకి ట్రైనింగ్ ఇచ్చిన ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా. రాజ్ కుమార్,అసిస్టెంట్ ఫిసికల్ డైరెక్టర్ శ్రీ .ఎస్.దుర్గా రెడ్డి,ఎమ్.బేబీరాణిలనుకళాశాలప్రెసిడెంట్శ్రీ.జి.శ్రీనివాస రెడ్డి ,ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## యల్.బి.ఆర్.సి.ఈ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకురాలుకి పి.హెచ్.డి. ప్రదానం



**మైలవరం ఫిబ్రవరి 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
యల్.బి.ఆర్.సి.ఈ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీ ఏ) విభాగంలో అధ్యాపకురాలు లావణ్య పి.బి , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో "వర్క్ లైఫ్ బ్యాలన్స్ ఆఫ్ నర్సస్ వర్కింగ్ ఇన్ గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ హాస్పిటల్స్ – ఏ సెలెక్ట్ స్టడీ ఇన్ ఆంధ్ర ప్రదేశ్" అనే అంశంపై చేసిన పరిశోధనకు పి. హెచ్.డి.ని ప్రదానం చేశారు. ఈ పరిశోధన డా.ఏ కనకదుర్గ ,డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో జరిగింది. ఈ పరిశోధనలో ప్రైవేట్ మరియు గవర్నమెంట్ హాస్పిటల్స్ లో పని చేస్తున్న నర్సులు యొక్క జీవితంలో వర్క్ బ్యాలన్స్ ని పోలూస్తూ, వర్క్ మరియు లైఫ్ ని ఎలా బ్యాలన్స్ చేసుకోవాలో సూచనలు ఇచ్చారు.అలాగే జీవితంలో వర్క్ బ్యాలన్స్ ఇంప్రూవ్మెంట్ మోడల్ మరియు వాటి విధి విధానాలను సూచించటానికి ఉపయోగపడతాయని తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు , మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డా.కె .దీపిక , అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు డా.లావణ్య పి .బి అభినందనలు తెలిపారు.


## జర్నలిస్టుల సమస్యల పై పల్నాడు జిల్లా నాయకులు, మంత్రులకు వినతి పత్రం అందజేసిన ఏపీయూడబ్ల్యూజే సభ్యులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట,ఫిబ్రవరి 5;**
ఏపీ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ మంత్రులకు బుధవారం ఏపీయూడబ్ల్యూజే నాయకులు పల్నాడు జిల్లా నాయకులకు, మంత్రులకు వినతి పత్రం అందజేశారు.
ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా సెక్రటరీ పి.నాగరాజు,గౌరవ అధ్యక్షులు ఎన్.జగన్మోహన్ రెడ్డి, ఆరూరి రమేష్, లక్ష్మయ్య, కోటేశ్వరాచారి, నరసయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ లతో పాటు కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కు వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలో 60 సంవత్సరాలు నిండిన ప్రతి జర్నలిస్టుకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. తమిళనాడు, కేరళ,బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న పెన్షన్ స్కీం వివరాలను తెలియజేశారు. దశాబ్దాలుగా సమాజానికి సేవలందించిన వారికి కనీస గౌరవ వేతనం పెన్షన్ రూపంలో అందించాలన్నారు. దీంతో పాటు పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలన్నారు. జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు చేశారు . కార్యక్రమంలో నియోజకవర్గం జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులు తీరిన జనం

- అధైర్యపడొద్దు... అండగా ఉంటాం!
- "ప్రజాదర్బార్" కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు భరోసా.



**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 5;**
కష్టాల్లో ఉన్నవారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని బీసీ మంత్రి జనార్దన్ రెడ్డి, పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు భరోసా ఇచ్చారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజాదర్బార్" కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని మరియు పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పూడా) ఛైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు ని నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు జనం బారులు తీరారు.
ఈ సందర్భంగా ఇరువురు మంత్రులు ఎవరూ అధైర్యపడవద్దని,సమస్యలనుత్వరితగతినపరిష్కరించే ందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## 12 వ తేదీ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఎఐటియుసి పిలుపు"



**తాడేపల్లిగూడెం( జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**
లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు పిలుపు ఇచ్చారు. గురువారం ఏరియా సమితి సమావేశం సిపాయిపేట భవన నిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను నీరుకార్చాయని అన్నారు.కొత్త లేబర్ కోడ్లు కార్మికులను యజమానులకు వెట్టి బానిసలుగా మారుస్తున్నాయని అన్నారు. కార్మికులు తమ హక్కుల పరిరక్షణకు 12 వ తేదీ జాతీయ సార్వత్రికసమ్మెనువిజయవంతం చేయాలని కోరారు.
ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెకు దారి తీసిన పరిస్థితులను కార్మికులకు, ప్రజలకు వివరించాలని , సమ్మె సన్నాహక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొనాలని కోరారు.
ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ , ఏరియా సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీ నారాయణ, కోశాధికారి అల్లం కుమారస్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , ఏరియా అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పంతం రామకృష్ణ , ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయి బాలాజీ, కోశాధికారి మాదు శ్రీనివాస్, ఎఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి చంద్రరావు, మండెల రామకృష్ణ, తాడేపల్లి వెంకటేష్, టి. కృష్ణంరాజు, యాళ్ళ శ్రీనివాసరావు , సత్తిశెట్టి అప్పలరాజు, బి.రామమోహన్, మాదాసు సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.
బుధవారం ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం సర్వసభ్య సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ , కార్యదర్శి పంతం రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయి బాలాజీని సమావేశంలో సత్కరించారు.

## ఘనంగా జి.కొండూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పజ్జూరు బుల్లి జన్మదిన వేడుకలు

**మైలవరం ఫిబ్రవరి 5: జనసముద్ర న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్జిల్లామైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రంలోని గుడి సెంటర్ నందు జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులుపజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) జన్మదిన వేడుకలుఅభిమానులు,తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి,
ఈ సందర్భంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను పజ్జూరు బుల్లి చేత మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, జి.కొండూరు పిఎసిఎస్ అధ్యక్షులు పజ్జూరు శ్రీనివాసరావు మరియు మైలవరం నియోజకవర్గం బీసీ సెల్





ఉపాధ్యక్షులు ఉయ్యూరు రమణ, నక్కనబోయిన తిరుపతిరావు, గ్రామ పార్టీ సెక్రటరీ బడుగు రమేష్, వేల్పుల నగరత్నం, పజ్జూరు జగన్, పజ్జూరు శ్రీను, చంద సుబ్బారావు, ప్రత్తిపాటి ఆదం, పల్లా దుర్గరావు, తదితరులు కట్ చేయించి, లడ్డు బుంది స్థానికులకు పంచిపెట్టారు



## కీ"శే"కొత్తూరి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలు పంపిణీ శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో..

**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 5;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణం నందు దాతల సహాయంతో గత 19 నెలల నుంచి శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో గురువారం దాతలుగా చిలకలూరిపేట వాస్తవ్యులు కీర్తిశేషులు కొత్తూరి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు.. ధర్మపత్ని కొత్తూరి వెంకటరత్నం కుమారుడు కొత్తూరి అనిల్ కుమార్ ధర్మపత్ని శ్రావణి మనవడు రుత్విజ్ మనవరాలు సుగీర్త మరియు వారి కుటుంబ సభ్యులు.
ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, వుటుకూరి వాణి, గుండా ప్రసన్న, చిన్ని అనంతలక్ష్మి, వూటుకూరి వెంకాయమ్మ, భాను తేజ, సుంకేసుల జయ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కోట వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రి సర్వే పూర్తి చేయాలి కమిషనర్ ఏసుబాబు"



**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాడేపల్లిగూడెం):**
పురపాలక సంఘం కార్యాలయంలో సచివాలయం సెక్రటరీలు అందరికీ మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన అర్బన్ రిసర్వే పై మీటింగ్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ అర్బన్ రీసర్వే లో భాగముగా స్టేట్ లో పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక కాబడిన తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ల్యాండ్ రికార్డ్స్ లు మరియు ఓనర్ షిప్ రికార్డ్స్ లో పెండింగ్ ఉన్నా వర్క్ కంప్లీట్ చేయాలని తెలియజేశారు.
వార్డు లెవెల్ లో ఇప్పటికీ డాక్యుమెంట్ ఇవ్వని ల్యాండ్ లేదా బిల్డింగ్ యజమానులు మీ దగ్గర సచివాలయంకి వెళ్లి ఇంటి డాక్యుమెంట్స్ సబ్మిట్ చేసి మీయొక్క ఆస్తికి సంబంధించిన వివరాలు సరిచుసుకోవాలని తెలియజేశారు.
మన తాడేపల్లిగూడెం దేశం లోనే మోడల్ ప్రాజెక్ట్ గా ఉన్నది.మోడర్న్ డిజిటలైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ లో భాగము గా ప్రతి అర్బన్ ప్రాపర్టీకి కి యూనిక్ నెంబర్ ఇవ్వబడుతుంది. కావున పట్టణప్రజలు, నాయకులుఅందరూసహకరించాలనితెలియజేశారు. మీరు కట్టవలసిన పురపాలక సంఘానికి చెందిన మీ ఇంటి పన్ను మరియు కుళాయి పన్నులు బకాయిలు లేకుండా చెల్లించాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మేనేజర్ రవి సుధాకర్, రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగదీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు మేనేజర్ నాగరాజు మరియు సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మోసాలు,సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలు,అక్షరాస్యత పట్ల అవగాహన అవసరం.




**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి 5 5**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, బంగారంపేట పంచాయతీ కేంద్రంలో 6 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్షరాంధ్ర, కొయ్యూరు ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ మరియు బంగారంపేట సచివాలయం ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాలను వెల్ఫేర్ అసిస్టెంట్ కె రాజుబాబు,అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలు,ఆర్థిక మోసాల పట్ల విధిగా అవగాహన అవసరం అని,డ్వాక్రా రుణాల ద్వారా చిరు వ్యాపారాలు చేసినట్లయితే, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.18 నిండిన ప్రతీ ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఈ రెండు ఇన్సూరెన్స్ పాలసీలను విధిగా చేయించుకున్నట్లయితే, ఏ కారణం చేతనైనా మరణించినా...కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఆర్థిక భరోసా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బ్యాంకులు కల్పిస్తాయని అన్నారు.అదే విధంగా ప్రజల నుంచి నిరక్షరాస్యత రూపుమాపేందుకు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వెల్ఫేర్ అసిస్టెంట్ కె రాజు బాబు అన్నారు.ప్రతీ ఒక్కరికీ అక్షర జ్ఞానంఉండాలని,రాయడం,చదవడంరావాలని,అందుచేత నిరక్షరాస్యులైన ప్రజల డేటా సేకరణ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కొయ్యూరు ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం,సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ కౌన్సిలర్స్ కె లోవరాజు, ఎస్ శోభన్ బాబు,మహిళా పోలీస్ మణి, సర్వేయర్ రామరాజు,6 గ్రామాల నుంచి వందమందికి పైగా ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుండ్లపాడు జంట హత్యల కేసులో పోలీస్ కస్టడీకి పిన్నెల్లి సోదరులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, ఫిబ్రవరి 5;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేతల జంట హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్న పిన్నెల్లి బ్రదర్స్ ని ఒక రోజు పోలీస్ కస్టడీకి కోరగా మాచర్ల కోర్టు అనుమతి నిచ్చింది. వారిద్దరినీ నేడు అనగా 6.2.2026 శుక్రవారం నెల్లూరు జైలులోనే విచారణ అధికారి విచారించనున్నారు. ప్రస్తుతం పిన్నెల్లి సోదరులు నెల్లూరు సెంట్రల్ జైలులో శిక్ష కొనసాగింపు లో ఉన్నారు.

## “మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన కొట్టు“.



**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో జరిగిన శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుని వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.

## ఆత్మకూరు దళితులకు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 5;**

మాచర్ల నియోజకవర్గం ఆరాధ్యదైవం, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన దళితులకు నాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వైసీపి పార్టీ దాడుల్లో ఆర్థికంగా నష్టపోయిన 115 మంది దళితులను ఆదుకునేందుకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక్కొక్క కుటుంబానికి రూ. లక్ష చొప్పున మొత్తం రూ. కోటి,15 లక్షల రూ.ల నగదు చెక్కులను మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం అందించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలవరం మండల పార్టీ అధ్యక్షులుగా దేవరకొండ ఆంజనేయులు .



**మైలవరం ఫిబ్రవరి 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

మైలవరం మండల నాయకుల సమక్షంలో ప్రకటించిన మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ .ఇబ్రహీంపట్నం – మైలవరం మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా దేవరకండ ఆంజనేయులు కు బాధ్యతలు అప్పగించిన మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగిరమేష్,పామర్తిశ్రీనివాసరావు, ఎస్ తిరుపతిరావు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 05**

జీవనశైలిలో మార్పుతోనే ఆరోగ్యంగా ఉంటారని అమ్మాని జమ్మలమడక స్పెషల్ ఆఫీసర్, తాహాసిల్దార్ బి. కిరణ్ కుమార్ అన్నారు.
మాచర్ల మండలంలోని అమ్మానిజమ్మలమడక గ్రామలలో “గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం“ గురువారం నిర్వహించారు. పల్నాడు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక వివరాలు ఏర్పాటు చేశారు. స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ బి. కిరణ్ కుమార్ ముఖ్య పాల్గొన్నారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**
ఆరోగ్యమే మహాభాగ్యం, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి జీవనశైలిలో మార్పులు చెందుతూ.. ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాలలో ప్రభుత్వ హాస్పటల్లో సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును రైతులు వినియోగించుకోండి కార్యనిర్వహణ అధికారి సబ్జాన్



**సంబేపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**

అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ మోటకట్ల శివాలయం దగ్గర జాతీయ రహదారి పక్కన అందుబాటులో ఉంది.
ఈ గోడౌన్‌లో రైతులు వారు పండించిన వరి, ధాన్యాలు, పప్పు దినుసులు తదితర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ ఉంచుకోవచ్చు. అదేవిధంగా, అవసరాన్ని బట్టి ప్రైవేట్ వ్యక్తులు కూడా అద్దె ప్రాతిపదికన ఈ గోడౌన్‌ను వినియోగించుకోవచ్చు.గోడౌన్ వినియోగానికి సంబంధించిన అద్దె వివరాలు, నిబంధనలు మరియు ఇతర సమాచారం కోసం సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వంగిమళ్ళ శివ ప్రసాద్ రెడ్డి ని మరియు ముఖ్య కార్య నిర్వహణ అధికారి సాబ్జాన్ ని సంప్రదించవచ్చును.
ఈ అవకాశాన్ని రైతులు మరియు అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేయడం అయినది.

## హిందూ ధర్మాన్ని కాపాడటం అందరి బాధ్యత: ఎమ్మెల్యే బొలిశెట్టి“.



**తాడేపల్లిగూడెం: (జన సముద్రం న్యూస్ ప్రతినిధి)**

ప్రపంచంలో ఎంతోఘనమైన, పవిత్రమైన హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం ద్వారకా నగర్ లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించడమే కాకుండా అందులోని గొప్పతనాన్ని ప్రచారం చేయాలని అన్నారు. ఇతర మతాలలో ఉన్న నిబద్ధత హిందువులలో అంతగా కనిపించడం లేదని అన్నారు. ప్రతి హిందువు తన ధర్మాన్ని ప్రచారం చేయాలని కోరారు. ద్వారకా నగర్ లో వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జోగి రమేష్ ను పరామర్శించడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక.

**మైలవరం ఫిబ్రవరి 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్జిల్లామైలవరంనియోజకవర్గంఇబ్రహీంపట్నం లో06-02-2026 అనగా శుక్రవారం ఉదయం 9:30అందరికి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి06-02-2026 అనగా శుక్రవారం ఉదయం 9:30 గంటలకు.....టీడీపీ గుండాల దాడి వలన ధ్వంసమైన మాజీ మంత్రివర్యులు,మైలవరం నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ జోగి రమేష్ గృహము పరిశీలించుటకు మరియు వారి కుటుంబ సభ్యులనుపరామర్శించుటకుమాజీముఖ్యమంత్రివర్యు లు శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇబ్రహీంపట్నం కు విచ్చేయుచున్నారు...
కావున కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, జిల్లా పార్టీ ప్రతినిధులు, నియోజకవర్గం మరియు కొండపల్లి మున్సిపాలిటీ పార్టి అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ఉపాధ్యక్షులు మరియు కమిటీ, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి




ఒక్కరు కూడా తప్పక ఈ కార్యక్రమంలో హాజరై జయప్రదం చేయవలసిందిగా ఎస్. తిరుపతి రావు, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, పార్టీ శ్రేణులు అందరికీ ఆహ్వానిచ్చారు..
పోరంకి శ్రీనివాసరాజు,అధ్యక్షులు, వైస్సార్సీపీ కొండపల్లి మున్సిపాలిటీ..... గంటలకు.....టీడీపీ గుండాలదాడివలనధ్వంసమైన మాజీ మంత్రివర్యులు, మైలవరం నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ జోగి రమేష్ గృహము పరిశీలించుటకు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించుటకు మాజీ ముఖ్యమంత్రివర్యుడు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇబ్రహీంపట్నం కు విచ్చేయుచున్నారు...కావున కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, జిల్లా పార్టీ ప్రతినిధులు, నియోజకవర్గం మరియు కొండపల్లి మున్సిపాలిటీ పార్టి అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ఉపాధ్యక్షులు మరియు కమిటీ, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు కూడా తప్పక ఈ కార్యక్రమంలో హాజరై జయప్రదం చేయవలసిందిగా మిమ్మల్ని కోరుచున్నాము..
పోరంకి శ్రీనివాసరాజు
అధ్యక్షులు, వైస్సార్సీపీ
కొండపల్లి మున్సిపాలిటీ.....

## ఒంటిమిట్టలో స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి ఆకస్మికతనిఖీలు

- పాఠశాలలు, అంగన్వాడి, రేషన్ షాపులుతనిఖీలు
- విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 5 :**

ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాపరెడ్డి గురువారం ఒంటిమిట్ట మండలంలోని జడ్పీ హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలు, రేషన్ షాపులను సందర్శించి విస్తృత స్థాయిలో ఆకస్మికతనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలఅమలు తీరు, సేవల నాణ్యత, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యక్షంగా సమీక్షించారు. జడ్పీ హైస్కూల్‌కు చేరుకున్న ఆయన, విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజన నాణ్యత, పరిమాణం, మెనూ అమలువంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం ఎలా అందుతోంది, ప్రతిరోజూ మెనూను పాటిస్తున్నారా, రుచిగా ఉందా, సరిపడా ఇస్తున్నారా అనే విషయాలపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని వారికి సూచించారు.
మధ్యాహ్న భోజనం పంపిణీ సమయంలో తప్పనిసరిగా ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షణలో ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను కచ్చితంగా పాటించడంతో పాటు, పదార్థాలకొలతలనునిర్లక్ష్యంచేయకుండాఖచ్చితంగాఅ






మలుచేయాలనిసిబ్బందికి సూచించారు. వంటగది పరిశుభ్రత, నిల్వ విధానం, తాగునీటి సౌకర్యం వంటి అంశాలను కూడా పరిశీలించారు. సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ప్రతి అంశాన్ని నమోదు చేయాలని తెలిపారు.
విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారంపై,గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సప్లిమెంటరీ పోషణపై వివరాలు తెలుసుకున్నారు. పిల్లల హాజరు, ఆరోగ్య పరిస్థితులు, రికార్డు నిర్వహణ వంటిఅంశాలను పరిశీలించారు.
పిల్లలకు సమయానికి ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
పీడీఎస్ కేంద్రాల్లో సరఫరా విధానం, నిల్వలు, కొలతల పాటింపు, లబ్ధిదారులకు సరుకులు అందుతున్న తీరు వంటి అంశాలను సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సరుకులు అందేలా చూడాలని సూచించారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రేరణాత్మకంగా మాట్లాడిన చైర్మన్, చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులుసాధించాలని,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు , పాఠశాలకు గర్వకారణం కావాలని సూచించారు. క్రమశిక్షణ, శ్రద్ధ, శ్రమ ఉంటే లక్ష్యాలను సాధించగలమని తెలిపారు. ఆయన మాటలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయి. ఎంఈఓ2 డాక్టర్ బ్రహ్మయ్య, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం రవీంద్ర కుమార్ఇతర విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## అధైర్యపడొద్దు... అండగా ఉంటాం..!

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 05**

“ప్రజాదర్బార్”కుతరలివచ్చినప్రజలకు మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డి పూడా చైర్మన్ లిచిరుమామిళ్ల మధుబాబు భరోసా.....
సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులుతీరినజనం కష్టాల్లో ఉన్నవారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు సమస్యల పరిష్కారం కోసం “ప్రజాదర్బార్” కు తరలివచ్చిన ప్రజలకు మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి లిపూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు భరోసా ఇచ్చారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన “ప్రజాదర్బార్” కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ని మరియు పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు ని నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకుచర్యలుతీసుకుంటామనిమంత్రివ ర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పుడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.





## రాజానగరం ప్రాంతంలో పులి కలకలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ కీర్తి చేకూరి



**తూర్పుగోదావరి జిల్లా,**
**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 5, జనసముద్రం న్యూస్ :**

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం భూపాలపట్నం, జీ.ఎర్రంపాలెం గ్రామాల్లో పులి సంచారం కలకలం సృష్టిస్తోంది. ఇటీవల ఇక్కడ పశువులపై పులి దాడి చేసిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. పులి పామ్ ఆయిల్ తోటల్లో దాక్కునే అవకాశం ఉన్నందున, ఘటనా స్థలానికి కిలోమీటరు పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. థర్మల్ డ్రోన్లు, ట్రాప్ కెమెరాలు, బోన్లతో పులిని బంధించేందుకు అటవీ శాఖ బృందాలు రంగంలోకి దిగాయి. ప్రత్యేక రెస్క్యూ టీమ్స్మరియువన్యప్రాణినిపుణులు పర్యవేక్షిస్తున్నారు. పులి అత్యంత సున్నితమైన ప్రాణి కాబట్టి, దానిని డిస్టర్బ్ చేయవద్దని కలెక్టర్ కోరారు. అలికిడి జరిగితే అది వేరే ప్రాంతానికి తరలిపోయే ప్రమాదం ఉందని, తద్వారా పట్టుకోవడం కష్టమవుతుందని తెలిపారు. పులి పాదముద్రలను చెడగొట్టకుండా అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఎస్పీ డి. నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ మరియు అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ మౌలిక వసతులపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష

**తూర్పుగోదావరి జిల్లా,**
**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 5, జనసముద్రం న్యూస్ :**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మర్యాదపూర్వకంగా కలిశారు.
రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేటు అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న విద్యుత్ ప్రాజెక్టులపై మంత్రి కీలక సమీక్ష నిర్వహించారు. 2027 మహా గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి



ఆదేశించారు. భక్తులకు అంతరాయం లేని విద్యుత్ అందించేలా ఇప్పటి నుంచే సబ్‌స్టేషన్ల కోసం స్థలాలను గుర్తించాలని సూచించారు. ఆర్‌డీఎస్ఎస్ పథకం పనులను వేగవంతం చేయాలని, 2026 మార్చి నాటికి ఏపీ ట్రాన్స్‌కో పరిధిలోని సబ్‌స్టేషన్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతిపాదించిన 17 కొత్త సబ్‌స్టేషన్ల డీపీఆర్‌లపై చర్చించారు. భవిష్యత్ అవసరాల కోసం స్థలాలను ‘ఇయర్‌మార్క్’చేయాలనిఅధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో నాణ్యత, నిరంతరతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఈపిడిసిఎల్ ఎస్ఈ కే. తిలక్ కుమార్ కార్యాచరణ ప్రణాళికను వివరించగా, ట్రాన్స్‌కో మరియు ఈపిడిసిఎల్ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఉగాది నాటికి 8,378 ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి: పీడీ నాతి బుజ్జి

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం,**
**ఫిబ్రవరి 5, జనసముద్రం న్యూస్ :**

జిల్లాలో హౌసింగ్ పథకాల ప్రగతిపై జిల్లా హౌసింగ్ ప్రధాన అధికారి (పీడీ) నాతి బుజ్జి గురువారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు.
రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం, ఉగాది-2026 నాటికి జిల్లాలో 8,378 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేయాలని, లక్ష్య సాధన కోసం జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు వారానికి రెండుసార్లు క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో



ఈఈలు వేణు గోపాలస్వామి, రాజ్ కుమార్ మరియు ఇతర హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- వెలిగల్లు ద్వారా ప్రతి చెరువుకు నీరందించి వ్యవసాయరంగాన్ని పెంపొందించడమే తమ లక్ష్యం
- సుద్దమల్ల పంచాయతీ రేకులకుంట చెరువుకు జలహారతి ఇచ్చిన మంత్రి మండిపల్లి




**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**

రైతులసంక్షేమమేకూటమిప్రభుత్వంలక్ష్యమని,వెలిగల్లు జలాశయం ద్వారా ప్రతి చెరువుకు నీరు అందించి వ్యవసాయ రంగాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు ఏపీ రవాణా, క్రీడల, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం సుద్దమల్ల పంచాయతీలోని రేకలకుంట చెరువుకు జల హారతి కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఇరిగేషన్ అధికారులు,టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పూజలు నిర్వహించి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతుల కష్టాలను పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితం అయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలు చెప్పిన పథకాలు ప్రతి ఒక్కటి కూడా ప్రజలకు చేరువచేస్తుందన్నారు. ఇప్పటికే రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు అన్నదాత సుఖీభవ, సబ్సిడీ డ్రిప్ పరికాలలో సకాలంలో అందేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు సోదరులు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఇతర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని వీరబల్లి నాగబసిరెడ్డి దుశాలువతో సన్మానించి గజమాలతో సత్కరించారు...

# రెవెన్యూ మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో వివరణాత్మకంగా పరిష్కరించాలి

- రీ సర్వే కార్యక్రమంలో జాయింట్ ఎల్పీఎంలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలి- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా రెవెన్యూ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం.




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 05:**

రెవెన్యూ మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో వివరణాత్మకంగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.

గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి లోని పి పి ఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని గ్రామాల వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు అన్ని మండలాల ఆ రైలు డిప్యూటీ తాసిల్దారులు తాసిల్దారుల కు భూముల మ్యుటేషన్ల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మ్యుటేషన్కుసంబంధించిననిబంధనలు, విధానాలు, కాలపరిమితులపైఅధికారులకు సమగ్ర అవగాహన, ఆన్లైన్ మ్యుటేషన్ సిస్టమ్ (Webland) వినియోగంలోసిబ్బందినైపుణ్యాలనుపెంపొందించడంతో పాటు భూ రికార్డుల ధృవీకరణలో ఖచ్చితత్వాన్ని మెరుగుపరచే అంశాలపై రెవెన్యూ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజలు సమర్పించే మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్జిదారులతో ఫోటో తీసుకుని పక్కాగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. గ్రామాల వారిగా మ్యుటేషన్ల కు సంబంధించి రిజిస్టర్ లను నిర్వహించాలని,

మ్యుటేషన్ల ను తిరస్కరిస్తే ఎందుకు తిరస్కరించామో స్పష్టమైన కారణాలతో స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని, తిరస్కరణకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లో మరియు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.

మ్యుటేషన్లను ఆమోదిస్తే అర్జిదారుల చట్టపరమైన వారసుల వివరాలను, అమ్మకపు పత్రాలను, కుటుంబవివరాలను పక్కగా చూసి సరిదిద్దాలన్నారు. మ్యుటేషన్ల తిరస్కరణ మరియు ఆమోదాలకు సంబంధించి అక్రమ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ పై మాట్లాడుతూ పాసు పుస్తకాలలో తప్పులు ఉంటే నిర్ణీత కాల వ్యవధిలో తప్పులు సరిచేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకాన్ని అర్జీదారులకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

మార్చి మరియు ఏప్రిల్ నెలలలో జరగబోయే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తవాలని ఆదేశించారు.

జిల్లాలో చేపడుతున్న రీ సర్వేకు సంబంధించి జాయింట్ ఎల్పీఎంలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా ముటేషన్ల ను నాణ్యతతో పరిష్కరించిన బి కొత్తకోట మండలం కురబలకోట గ్రామ వీఆర్వో బి శ్రీనివాసులును అభినందించారు. ఆగస్టు 15 కు ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాల జాబితాలో శ్రీనివాసులును చేర్చాలని ఆదేశించారు.

ముటేషన్ల కు సంబంధించిన అర్జీలను నాణ్యతతో ఏ విధంగా పరిష్కరించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి మరియు జిల్లా కలెక్టరేట్ లోని ల్యాండ్ సెక్షన్ సూపర్ ఇంటెండెంట్ శ్రావణి రెవెన్యూ సిబ్బందికి వివరించారు. ముటేషన్ల పరిష్కారంలో ఎక్కడ తప్పులు దొర్లుతాయి వాటిని ఏ విధంగా సరిదిద్దాలి వంటి అంశాలను రెవిన్యూ సిబ్బందికి ఆమె వివరించారు. మ్యుటేషన్ ప్రక్రియలో దరఖాస్తు స్వీకరణ నుండి పట్టాదారు పాస్బుక్ జారీ వరకు ఉన్న వివిధ దశలను శిక్షణలో సవివరంగా వివరించారు.

మీసేవ లేదా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ, తహశీల్దార్ ద్వారా అడంగల్ పరిశీలన మరియు ఫారం8 నోటీసు జారీ, వీఆర్వోల ద్వారా క్షేత్రస్థాయి విచారణ, సబ్ కలెక్టర్ లేదా ఆర్డిఓ స్థాయిలో పరిశీలన అనంతరం తుది ఆమోదంవంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి పీలేరు డివిజన్ల ఆర్డీవో శ్రీనివాస్, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది, జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోట నెమలిపురి నందు స్వర్ణ గ్రామఆరోగ్యదర్శని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రత్యేక అధికారి




**(జనసముద్రం) (నాయక్)( రాజుపాలెం):**

మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో స్వర్ణ గ్రామలిఆరోగ్య దర్శనిలినెమలిపురి గ్రామమునందు మన పల్నాడు జిల్లా గౌరవనీయులు కలెక్టర్ కృత్తిక శుక్ల గారు ప్రవేశపెట్టిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం . ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా విచ్చేసిన గౌరవనీయులు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామము ఆరోగ్యంగా స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ శాఖలు అన్ని కలిసి సమన్వయంతోగ్రామ అభివృద్ధిని చేయాలని అప్పుడే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా గ్రామంస్వచ్ఛంగా ఉంటుందని ఆడపిల్లలకు బాల్య వివాహాల చేయకుండానిరోధించాలని, విద్య పట్ల విద్యార్థులకు మక్కువను కలుగ చేసి డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ చేరు పర్సన్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయమని పొడి చెత్త తడి చెత్తను వేరు వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు ఇవ్వాలని గ్రామంలో ఎక్కడ నీళ్ళు నిలవకుండా ప్రజల సహకరించాలని అన్నారు. గ్రామ పెద్దలు సాని కొమ్ము కోటిరెడ్డి మరియు లింగారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్క అధికారి పాల్గొని గ్రామాన్ని మోడల్ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు శైలజ హెచ్ఎం మరి గ్రామంలోని ఏడు పాఠశాల యొక్క హెచ్ ఎం లు పాల్గొని వారి నివేదికను తెలియపరిచినారు.

ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్(సత్తనపల్లి జీవో) వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వసంతరావుబి ఎమ్మెల్ హెచ్ పి ప్రియదర్శిని ఏ ఎన్ ఎంలునాగమణి శారద యోగా టీచర్ వెంకటరమణ అక్కడికి వచ్చిన వారికి యోగ యొక్క ప్రాముఖ్యత తెలియపరిచ యోగా చేయించినారు ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ బిఅంగన్వాడి టీచర్లు పౌష్టికాహారం స్టాలు నిర్వహించి వాటి ఉపయోగాలు తెలియపరిచారు.

ఆశా కార్యకర్తలు డ్వాక్రా మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు అక్కడికి వచ్చిన వారందరికీ వైద్యశిబిరంకూడా నిర్వహించే ఆయుష్ మందులను మిగతా మందులను పంపిణీ చేయడం జరిగింది

# ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు




**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 5**
**పల్నాడు జిల్లా, నర్సరావుపేట,:**

నర్సరావుపేట పట్టణం లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగస్తులను మరియు నాయకులందరూ కలిసి ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. బ్యాంకు ఉద్యోగస్తులు అందరూ కూడా సానుకూలంగా స్పందించి సమ్మెలో పాల్గొంటామని చెప్పడం జరిగింది. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపైన కలిసికట్టుగా పనిచేయాలని, జాతీయ బ్యాంకులను కాపాడుకుందాం అని ,అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పని గంటల దినాన్ని తగ్గించాలని, లేబర్ కోర్స్ ని రద్దు చేయాల,ని కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రోడ్ల అంజిరెడ్డి, పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా,కోయ శీను అన్ని బ్యాంకు నాయకులకు కలిసి ప్రచార నిర్వహించి కరపత్రాలని అందజేయడం జరిగింది. ఫిబ్రవరి 12వ తేదీన ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి గాంధీ పార్క్ వరకు జరిగే ర్యాలీలు కార్మికులు, ఉద్యోగులు, రైతులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది.

# మహా శివరాత్రి ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష




**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం,ఫిబ్రవరి 5,జనసముద్రం న్యూస్ :**

రాజమహేంద్రవరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్ వివిధ శాఖల అధికారులతో కలిసి మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిధిలో గుర్తించిన ఘాట్లలో మాత్రమే స్నానాలకు అనుమతి ఉంటుంది. అనధికార ఘాట్ల వద్దకు వెళ్లకుండా ప్రజలను నియంత్రించాలని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ వద్ద ఈతగాళ్లు, బోట్లు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలని, రెండు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను కేటాయించాలని నిర్ణయించారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా ఉంటుంది. ట్రాఫిక్ మళ్లింపు, నో పార్కింగ్ జోన్ల గుర్తింపు మరియు ముందస్తు ట్రాఫిక్ ప్లాన్ను ఎస్పీ సిద్ధం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా టెంట్లు వేయడం, అన్నదానం చేయడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ రాహుల్ మీనా హెచ్చరించారు. ఈ శివరాత్రి ఏర్పాట్లను 2027 గోదావరి పుష్కరాలకు ఒక రోల్ మోడల్గా తీసుకుని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం,**
**సీతానగరం మండలం, ఫిబ్రవరి 5, జనసముద్రం న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వంగలపూడి, పట్టిసీమ క్షేత్రాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. గురువారం సీతానగరంలో ఎంపీడీఓ, తహశీల్దార్ మరియు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది శివరాత్రి ఆదివారం రావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. వంగలపూడి - పట్టిసీమ మార్గంలో రోడ్ల మరమ్మతులు, మంచినీటి సౌకర్యం, వసతి మరియు భోజన ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. భక్తుల కోసం ప్రత్యేకంగా ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే నాలుగు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు శివపార్వతులను ప్రశాంతంగా దర్శించుకునేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, ఎంపీడీవో భారతి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సుజిరాజు, మట్ట వెంకటేశ్వరరావు, మద్దాల ఏసుపాదం, ఎస్ఐ రామ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల నాగేశ్వరరావు ను పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**

గురువారం రోజు ఉదయం మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామం, బీసీ కాలనీ లో ఉండే టిడిపి కార్యకర్త బత్తల నాగేశ్వరరావు ఇటీవల హార్ట్ ఆపరేషన్ చేయించుకొని అనారోగ్యంతోబాధపడుతున్నవిషయంతెలుసుకొనిఈరోజువారిఇంటిదగ్గరకు వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ని కలిసిన ములకలచెరువు నాయకులు..!



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**

రాయచోటిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రోజు రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ని తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకలచెరువు మండలానికి చెందిన ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా ప్రసాద్ బాబు ని గజమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా చర్చించారు.

**పాల్గొన్న నాయకులు:**

రాష్ట్ర అధికార ప్రతినిధి త్యాగరాజు , పార్లమెంట్ కార్యదర్శి సురేష్ బాబు మాజీ ఏఎంసీ కె.వి. రమణ గారు, పార్లమెంట్ కార్యదర్శి గంగాదేవి , మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి మాజీ ఎంపీటీసీలు లు చాన్ బాషా, మూగి రవిచంద్ర, యూనిట్ కన్వీనర్ ఎనిగింటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్లవీడు గ్రామం లో జరిగిన స్వర్ణ గ్రామ - ఆరోగ్యదర్శని కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 5:**

ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒక నూతన కార్యక్రమం అమలులో భాగంగా "స్వర్ణ గ్రామ - ఆరోగ్య దర్శని" అనే కార్యక్రమాన్ని ప్రతి నెల మొదటి గురువారం అన్ని గ్రామాల స్థాయిలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు స్పెషల్ ఆఫీసర్ ఉప్పలపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేగేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు ఆరోగ్య సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. మరీ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వారికి వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం సచివాలయ సిబ్బంది, అంగనవాడి టీచర్స్, వెలుగు సిబ్బంది, స్కూల్ హెడ్మాస్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), బత్తుల అంకమరావు, తూము పుల్లయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామస్తులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పోషకాలు వాటి యొక్క ఆవశ్యకతపై ప్రజలకు వివరించారు. గ్రామస్తులు మన ఇంటి ఆవరణంలో ఏవిధంగాఅయితే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామో , అదేవిధంగా గ్రామాన్ని కూడా పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమైన విషయంగా గ్రామస్తులకు వివరించారు. ఆ విధముగా పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు గ్రామం ఆరోగ్యంగా, అంటువ్యాధులకు గురి కాకుండా ఉండవచ్చు అని తెలియపరిచారు. అదేవిధంగా గ్రామంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర పై అధికారులకు తగు సూచనలు తెలియజేశారు.

# గంజాయి అమ్మిన సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు,, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5:**

గంజాయ్ అమ్మిన సేవించిన కఠిన చర్యలు తప్పవని జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్ అన్నారు, గురువారం రోజున భీమారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సేగ్యం ఆదిత్య, దుర్గం సందీప్, పెద్దల అంజి అనే యువకులు గంజాయి రవాణా చేస్తూ సేవిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు నిందితులను పట్టుకోవడం జరిగిందని, వారి వద్ద నుండి 105 గ్రాముల గంజాయి, మోటార్ సైకిల్, మొబైల్ ఫోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు, వారి వెంట భీమారం ఎస్సై ఏ. రాజేందర్, జైపూర్ ఎస్సై. రాజశేఖర్ ఉన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి








**- ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం**
**- రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్**
**- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం**
**- సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం**
**- నిరుద్యోగులకు 70వేల ఉద్యోగాలు భర్తీ చేశాం**
**- గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండిలో "ప్రజా పాలన-ప్రగతి బాట" కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ...

తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారు. పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు.

పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వలేదు,

నిన్న ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దమనిషి పాలమూరుకు వచ్చిండు. బండి సంజయ్, కిషన్ రెడ్డి, డీకే అరుణ మీ జాతీయ నాయకులందరినీ తీసుకూరండి.

మా కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బీజేపీని గెలవనీయరు. గతంలో పాలమూరుకు వచ్చిన ప్రధాని మోదీ పాలమూరు రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామన్నార. రాష్ట్రానికి వచ్చిన జాతీయ అధ్యక్షుడు ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదు. మెట్రో రైలు రెండో విడత గురించి మాట్లాడలేదు, కాళేశ్వరం విచారణపై మాట్లాడలేదు

మూసీ ప్రక్షాళన నిధుల ఊసు ఎత్తలేదు.. ఏం మొహం పెట్టుకుని బీజేపీ జాతీయ నాయకులు రాష్ట్రానికి ప్రచారానికి వస్తున్నారు? అని ప్రశ్నిస్తున్న.. బీజేపీ, బీఆరెస్ ది ఫెవికాల్ బంధం,

పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్ అవయవ దానం చేసి బీజేపీని 8 స్థానాల్లో గెలిపించింది, అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయాలని కేంద్రానికి పంపించాం,

ఆరు నెలలైనా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు. కాళేశ్వరం కేసీఆర్ కు ఏటీఎంగా మారిందన్న ప్రధాని ఎందుకు సీబీఐ విచారణ చేపట్టలేదు.

ఫార్ములా ఈ రేసు కేసులో ఐఏఎస్ పై విచారణకు అనుమతి కోరుతూ లేఖ రాస్తే ఇప్పటికే స్పందన లేదు. కాంగ్రెస్ ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆరెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి.

బీజేపీ, బీఆరెస్ ది చీకటి ఒప్పందం రెండేళ్లలో ఏం చేశారని బీజేపీ, బీఆరెస్ మమ్మల్ని ప్రశ్నిస్తోంది. పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లో మోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి. రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్, నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, 70 వేల మంది తలలు లెక్కపెడదాం ధైర్యముంటే ఎల్బీ స్టేడియంకు రండి, వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం

చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం

రైతులకు 25 లక్షల 35వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం

9రోజుల్లో 9వేల కోట్లు రైతు భరోసా అందించాం, కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం.

సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం, వరి వేస్తే ఉరి అని మీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది, వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం..

ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారు

మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9వేల కోట్లు ఖర్చు చేశాం

రెండేళ్లలో 27కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం

ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం, రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కెసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడు

ఆయన సడ్డకుని కొడుకు ఇసుకనే కాదు మిడ్ మానేరు ఇండ్లను కూడా వదలలలేదు, మందు అప్పటోలేనే.. మూలుగుడు మునుపటోలేనే అన్నట్లు కేసీఆర్ వ్యవహార శైలి ఉంది.

2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం, మేడారం సమ్మక్క- సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదు.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ. బీఆరెస్ ఎన్ని శాపనార్థాలు పెట్టినా మరో ఎనిమిదేళ్లు అధికారం మాదే..

**తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం**

**కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం**

వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.

**శంకుస్థాపన వివరాలు**

రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులో అడ్వాన్స్డటెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన. కరీంనగర్ కు బండి, గుండు తెచ్చేదేం లేదు, మోదీ ముందు మాట్లాడే ధైర్యం వాళ్లకు లేదు, బండి సంజయ్ మాపై రంకెలేయడం కాదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేసి కెసీఆర్ ను బొక్కలో వేయించాలి

ఢిల్లీ నుంచి కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధికి ఏం నిధులు తెచ్చారో బండి సంజయ్ చెప్పాలి. ఎవ్వరు ఏం ఇచ్చినా ఇవ్వకపోయినా తెలంగాణ అభివృద్ధి ఆగదు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వాళ్లను ఎన్నుకోవాలని. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి, మళ్లీ వస్తా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చేస్తాం అని తెలుపడం జరిగింది.

# సీఎం కప్ నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ ముగింపు

**చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్:**
దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ రెండు రోజుల పాటు జడ్పిహెచ్ఎస్ కుర్మేడు పాఠశాల మైదానంలో క్రీడాస్ఫూర్తితో, ఉత్సాహంగా నిర్వహించబడింది. వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ పోటీల్లో పాల్గొన్నారు.

ఈ టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. కబడ్డీ పురుషుల విభాగంలో గుడిపల్లి జట్టు విజేతగా నిలవగా, దేవరకొండ జట్టు రెండో స్థానాన్ని దక్కించుకుంది. కబడ్డీ మహిళల విభాగంలో చింతపల్లి జట్టు మొదటి బహుమతి సాధించగా, నేరేడుగొమ్ము జట్టు రన్నరప్‌గా నిలిచింది. వాలీబాల్ బాయ్స్ విభాగంలో చింతపల్లి జట్టు విజయం సాధించగా కొండమల్లేపల్లి జట్టు రెండో స్థానంలో నిలిచింది. వాలీబాల్ గర్ల్స్ విభాగంలో కూడా చింతపల్లి జట్టు విజేతగా నిలవగా, దేవరకొండ జట్టు రెండో స్థానాన్ని పొందింది. ఖో-ఖో బాయ్స్ విభాగంలో దేవరకొండ




జట్టు విజేతగా నిలవగా, చింతపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఖో-ఖో గర్ల్స్ విభాగంలో చింతపల్లి జట్టు మొదటి బహుమతి సాధించగా, కొండమల్లేపల్లి జట్టు రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ ఎన్. అంజయ్య, జీహెచ్ఎం అనంత రెడ్డి, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య, మాజీ ఎంపీటీసీ కుంభంశ్రీశైలంపాల్గొని విజేతలను అభినందించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు చెందిన కోచ్‌లు ప్రకాష్ నారాయణ, కోటేష్ క్రీడాకారులను




ప్రోత్సహిస్తూ సూచనలు అందించారు. టోర్నమెంట్ నిర్వహణలో పీడీలు చంద్రయ్య, ఎల్లయ్య, రంగా నాయక్, తస్లీమ్, ఇద్దయ్య, మల్లేష్, శ్రీను నాయక్, సైదులు, వెంకట్, రెహానా, నాగలక్ష్మి, రవీందర్ తదితరులు కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుతోందని, ఆరోగ్యవంతమైన జీవనశైలికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి

## జిల్లా వయోజన విద్య అధికారి పురుషోత్తం నాయక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 5 2026:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా వయోజన విద్యా అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల విద్యా వనరుల కేంద్రంలో భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉష మల్ల విజయలక్ష్మి తో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగామంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపువారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి




ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతోకీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార



యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భీమారం మండల విద్యాధికారి శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ ఏఎస్ఎన్ మూర్తి, ఎంపీఓ సతీష్ రెడ్డి, భీమారం మండల సమైక్య అధ్యక్షురాలు సుజాత, ఐకేపీ.ఏపీఎం, గడ్డం శ్రీనివాస్ గౌడ్, సీసీలు, ఏ. ధర్మయ్య, ఏ. రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు

# అమరావతిలో జరిగే నీటి సంఘాల సమావేశానికి భారీగా తరలి వెళ్లిన రైతులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఫిబ్రవరి 5;**



ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో గురువారం జరగనున్న నీటి సంఘాల సమావేశం కు కారంపూడి నుండి డిసీ ఛైర్మన్-4 పంగులూరి అంజయ్య ఆధ్వర్యంలో కారంపూడి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా రైతులు, నీటి సంఘాల సభ్యులు తరలి వెళ్లారు.

ఈసందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, పంగులూరి అంజయ్య జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంగులూరి.అంజయ్య మాట్లాడుతూ.. ఈ సమావేశానికి రైతులు వెళ్లేందుకు ప్రభుత్వం ఫ్రీగా బస్సులను కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా రైతుల నుండి తెలుసుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.

# ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజాదర్బార్..!

## శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, ఫిబ్రవరి 5;**
ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజా దర్బారేనని మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాదర్బార్ లో నియోజకవర్గ ప్రజలు నుంచి వేర్వేరు సమస్యలపై అర్జీలను సమర్పించారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి 33 మంది అర్జీలు సమర్పించగా.., అందులో వైసీపీ హయాంలో కబ్జాకు గురైన భూములు, పలు రెవిన్యూ సమస్యలు, సివిల్ కేసులు పరిష్కారించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్వాక్రా స్వయం సహాయక సంఘాల రుణాలలో జరుగుతున్న అక్రమాలపై

## కఠిన చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ కృత్తిక శుక్లా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఫిబ్రవరి 5;**



పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా డ్వాక్రా స్వయం సహాయక సంఘాల రుణాలలో జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నరసరావుపేటలోని జిల్లా కలెక్టరేట్‌లో మెప్మా , డిఆర్డీఏ అధికారులతో ఆమె గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన విచారణలో తేలిన విషయాల ఆధారంగా తప్పుడు ధ్రువపత్రాలు, నకిలీ ఫోటోలు, జోడించి కృత్రిమ సంఘాలు ఏర్పాటు చేసి రుణాలు పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే వారి ఆస్తులను జప్తు చేసే చర్యలు చేపట్టాలని, ఆస్తుల అమ్మకాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ మురళీకృష్ణ, డీఆర్డీఏ పీడీ ఝాన్సీరాణి, జిల్లా సహకార ఆడిటర్ నాగ శ్రీనివాసరావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్పన, డీఎస్పీ రమణ తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలో డ్వాక్రా, మెప్మా సంఘాల నిధుల దుర్వినియోగం, మహిళల సొమ్ము దారి మళ్లించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ కృతిక శుక్లా ఇటీవలే ప్రకటించారు. ఇలాంటి అక్రమాలు జరిగితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఈ సమావేశం మరింత కీలకమైనదిగా మారింది. ఈ చర్యల ద్వారా డ్వాక్రా మహిళలకు అందుతున్న రుణ సౌకర్యాలు సరైన వారికే చేరేలా, పారదర్శకత పెరిగేలా చూడాలనేది కలెక్టర్ లక్ష్యంగా కనిపిస్తోంది.

# లోకేష్, పల్లా శ్రీనివాసరావు కు ఏపిఎమ్ జేప 2026 డైరీ అందజేసిన ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్




**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 5;**
APEMJA ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ సంబంధించిన 2026 డైరీని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి లో అందజేయడం జరిగింది.

# సుబేదార్ హోని లెఫ్టినెంట్ వై. వెంకటరమణకు ఘన నివాళులు

**తురిమెళ్ళ ఫిబ్రవరి 5 (జనసముద్రం న్యూస్)**
తురిమెళ్ళ గ్రామానికి చెందిన సుబేదార్ హోని లెఫ్టినెంట్ వై. వెంకటరమణ (సేవా కాలం సుమారు 30 సంవత్సరాలు) ఈనెల 3న విధులు నిర్వహిస్తున్న సమయంలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై వీరమరణం పొందారు.

దేశ రక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన మృతి గ్రామాన్ని విషాదంలో ముంచింది.





వారి పార్థివ దేహాన్ని బుధవారం తురిమెళ్ళ గ్రామానికి తీసుకువచ్చి, భారత సైన్యం ఆధ్వర్యంలో గౌరవ వందనాల మధ్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొని, పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ సేవలో వెంకటరమణ గారి త్యాగం యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.

అంతిమయాత్రలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పోలీసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సైనికుల గౌరవ వందనం, దేశభక్తి నినాదాల మధ్య వీర జవాన్‌కు ఘన వీడ్కోలు పలికారు. గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి.

దేశ భద్రత కోసం మూడు దశాబ్దాల పాటు సేవలందించిన వెంకటరమణ గారి త్యాగం చిరస్మరణీయమని గ్రామ పెద్దలు తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద వైద్యం డాక్టర్ ఇందిరా



**చింతపల్లి ఫిబ్రవరి 5 జనసముద్రంన్యూస్:**
దీర్ఘకాలిక రోగాలకు అద్భుతమైన వైద్యం ఆయుర్వేదం మన పురాతన వైద్య విధానమైన ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు అద్భుతమైన వైద్యం కలదని అందరూ ఉపయోగించుకోవాలని డాక్టర్ . ఇందిరా తెలియజేశారు. ప్రతినెల మొదటి గురువారం చింతపల్లి సాయిబాబా గుడిలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బిపి ,షుగర్లకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సుమారు వందమంది భక్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మంచుకంటి .ధనుంజయ,తడకమళ్ళ .శ్రీనివాస్ , వైద్య సిబ్బంది డి .రాములు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram